16 పేజీలు సంపుటి 5 సంచిక 19 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15.8.77 1 రూపాయి

కాగడా

రెండుసినిమాల్లో ఒకేకథ
పెళ్ళి గురించి అపర్ణ వ్యథ
స్టేజి మీద జానకి బాధ
సిసింద్రీలు: చిత్రసమీక్షలు



మద్రాస్ బై నైట్ : స్పెషల్ ఫీచర్

ఎడిటోరియల్

మీ ఓటెవరికి?

ఎన్నికల సంరంభం అయిపోయింది. ఇక బాధ్యత ప్రజలమీదే మిగిలివుంది. బాధ్యతే కాదు ప్రజల మనోవికాసానికి యిదొక పరీక్ష కూడా.

1971 ఎన్నికలకు ముందే శ్రీమతి గాంధీలో 'నియంత'ను చూశారు పరిశీల కులు. పరిశీ కుల అనుమానాన్ని ఆమె వమ్ము చెయ్యలేదు. యథాతథంగా నిజం చేసింది. ఎమర్జన్సీ ప్రజల గుండెలమీద కణకణా మండుతున్న నిప్పుల కుంపటై కూర్చుంది. ఎన్నో అఘాయిత్యాలూ అకృత్యాలూ దారుణాలూ జరిగిపోయాయి. ఇప్పుడు వాటిని "మిస్టేక్స్"గా ఒప్పుకోక తప్పలేదు. జనతా పార్టీకి దేశం యింత మద్దత్తు యిస్తుందని శ్రీమతి గాంధీకి కనీసపు అహోహకూడా కలగలేదు. అసలు యిన్ని పార్టీలూ ఒకటౌతాయని కలలో కూడా వూహించలేదు! కనుకనే సడన్‌గా ఎన్నికల ప్రకటన చేసేసింది. ప్రతిపక్షాలు ప్రజల్లో ఎందుకింతగా బలాన్ని పుంజుకున్నాయో ఆమె పూర్తిగా గ్రహించింది. తను ప్రవేశపెట్టిన ఎమర్జన్సీయే తనను యింతగా దెబ్బ తీసిందనికూడా గుర్తించింది. అయినా ఆ మనస్తత్వం మారదు. ఆ వ్యక్తిత్వమే అంత. తిరిగి "ఇలాటి ఎమర్జన్సీ పెట్టను"కుని ప్రజలు రేపుతిరిగి ఆవిడనే గెలిపించినా "మళ్ళీ ఆరేళ్ళకు గదా వీళ్ళ (ప్రజల) ముఖం చూస్తాం" అనుకుని ఆమె మరింతగా ఎమర్జెన్సీని బిగించవచ్చు. ప్రతి పక్షమన్నది లేకుండా హతం చెయ్యవచ్చు. రక్తాన్ని రుచిమరిగిన పెద్దపులి సాధుజంతువుగా బ్రతకలేదు. కాగా ప్రజలు నమ్మి యీ ఎన్నికల్లో కూడా ఆమెనూ ఆమె పార్టీనీ గెలిపిస్తే, ఆ తర్వాత ఆమె పూర్వపు పోకడలు ఒదులుకుంటుందన్న ధీమా లేదు. ఇప్పుడు ప్రజలకు సత్యాన్ని విప్పి చెప్పిన పాత్రికేయుల్నీ ప్రతిపక్ష నాయకుల్నీ వూచకోత కోసెయ్యవచ్చు. కాగా ఇందిరకు వేసే ప్రతిఓటూ ప్రజల భవిష్యత్తు కొక బలమైన కత్తివేటుగా భావించక తప్పదు. ఇందిర గెలిస్తే అన్నది ఆలోచిస్తుంటేనే అనేకానేక మంది గుండె లదిరిపోతున్నాయి. నిజంగా గెలిస్తే-అంతే సంగతులు!

మొరార్జీ సచ్చరిత్రుడు కాడు. జగ్జీవన్‌రామూ సచ్చరిత్రుడు కాడు. కాని వీరి నాయకత్వంలో ఏర్పడ్డ జనతాపార్టీకి వేసే ప్రతిఓటూ "ఎమర్జన్సీ"లను మట్టుబెట్టడానికి అనుకునీ ప్రజాస్వామ్యాన్ని తాత్కాలికంగానైనా సరే నిలబెట్టడాని కనుకునీ వెయ్యాలి. ప్రజల ప్రాథమిక హక్కులు నిలబడ్డ తర్వాతనే తక్కినవనీ. జనతా పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరాగాంధీ పాలనకంటె దుష్పాలన ఏర్పడదు. ఇన్నిన్ని దారుణాలూ నిర్బంధాలూ ఏనాడూ చూడలేదు. అంతవరకూ నమ్మవచ్చు మనం. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు తమ భవిష్యత్తును సక్రమంగా ఆలోచించుకుని ఓటు చేస్తారని ఆశిస్తున్నాము. ఇందిర "ఎమర్జన్సీ"ని యిప్పటికీ రద్దుచెయ్యలేదు. రేపు తనుగెలిస్తే మరింతగా బిగిస్తుందేగాని తొలగించదు. అంతవరకూ ఖాయం!


దీప తల్లి చెప్పిన కథ

గత సంచికలో ఫిలింఫేర్ పత్రిక ప్రతినిధులకూ నటి దీపకూ మధ్య జరిగిన తదంగాన్ని గురించి వ్రాయడం జరిగింది. (ఫిలింఫేర్‌వారు ఫిలింఫేర్ పత్రికకు గాను దీప ఫొటోలు తీసుకున్నారు. దీప తల్లి ఫొటోకి వంద రూపాయల చొప్పున డబ్బు డిమాండ్ చేసింది. డబ్బిస్తేతప్ప ఒదిలిపెట్టనని ఫిలింఫేర్‌వాళ్ళ కారును తన కాంపౌండులో నిర్బంధించి గేటు వేసేసుకుంది. "అంతకుముందు ఆమె తాగివుందికూడా") అప్పటి కప్పుడు ఫిలింఫేర్ నారాయణా ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ ధీరజ్‌చౌడా కాగడాకు ఫోన్‌చేసి పైసంగతులుచెప్పి బాధపడితే ఆ వివరాలన్నీ కాగడాలో వ్రాయడం జరిగింది. నారాయణా, ధీరాజ్‌చౌడా, కమలాహాసన్ బ్రదర్ చారూహాసన్ మరొకరూ కూడా వున్నారు ఫొటోలు తీసుకున్న సందర్భంలో. కాగా యీపేరు ప్రఖ్యాతులున్న వాళ్లు రాంగ్ రిపోర్టు యిస్తారని కాగడా వూహించదు గదా!

కాగడాలో ఆ రిపోర్టు ప్రచురించబడ్డాక నటి దీప తల్లి కాగడా కార్యాలయానికి ఫోన్ చేసింది కుమిలి కుమిలి కళ్ళనీరు పెట్టుకుంటూ. "నేను అలాటిదాన్ని కాదు. మా కుటుంబం చాలా పేరుప్రఖ్యాతులున్నది" అంటూ ఆమె యిలా వివరించింది విషయాన్ని.

"వారు మమ్మల్ని ఫొటోలు తీసుకుందుకని హోటలుకు తీసుకు వెళ్ళారు. హైర్ డ్రెస్సర్‌కూ మేకప్‌మేన్‌కూ డబ్బివ్వవలసి వుంటుందని నేను ముందుగానే చెప్పాను. వారు ఒప్పుకున్నారు. ఫిలింఫేర్‌వంటి పత్రికలో పబ్లిసిటీ అక్కర్లేదనుకునే ఆర్టిస్టులు ఎవరుంటారు గనుక? ఆ రాత్రి తొమ్మిది గంటలవరకూ రాజ్యలక్ష్మిలో డాన్స్ రిహార్సిల్సులో పాల్గొని దీప చాలా అలసిపోయి వుంది. ఫొటోలు తీస్తున్న సమయంలో అమ్మాయికి కాస్త టిఫిన్ కావాలని చెప్పాను నేను. కాస్త బ్రెడ్ కాసిని చిప్సూ పట్టుకొచ్చారు వారు. అంతేతప్ప నాన్ వెజిటేరియన్ కావాలని మేము అడగడంగాని, మందు తాగడంగాని శుద్ధ అబద్ధం. దారుణమైన అపవాదు. ఆ తర్వాత వారు ఒక ప్రింటెడ్‌ఫారం పట్టుకొచ్చి దానిమీద సంతకం చెయ్యమన్నారు. ఆ కాగితం లక్స్ టాయిలెట్ సబ్బువాళ్ళ అగ్రిమెంటు ఫారం. ఇదేమిటి అని అడిగాను. ఇంతవరకూ తీసుకున్న ఫొటోలు ఫిలింఫేర్‌కి. కొన్ని లింటాస్‌వాళ్ళు కూడా వాడుకుంటారు అన్నారు వారు. నేను ఖచ్చితంగా చెప్పేశాను. "పత్రికకుఫొటోలంటే సిద్ధపడి వచ్చాంగాని కమర్షియల్ బిజినెస్‌కుగాను మేము రాలేదు"అని. లింటాస్ (లక్స్ సబ్బు కంపెనీ) వారు ఫొటోలు తీసుకుంటే డబ్బు 'పే' చేసి తీసుకోవాలి అన్నాను. ఫొటోల తదంగం అయిపోయాక మమ్మల్ని మా యింటిదగ్గర దింపేశారు. మళ్ళీ లింటాస్ డిస్కషన్ వచ్చింది. మాకు అనుమానంవచ్చి ఆ ఫొటోలు లింటాస్‌వారు వాడుకోరు అని రాసియిస్తేతప్ప కారు యివ్వనని అన్నాను. తర్వాత కారు యిచ్చేశాను. ఇదీ సంగతి" అంది దీప తల్లి ఫోన్‌లో మాట్లాడుతూ చాలా విషాదంగా!

కాగా అసలు ఏమి జరిగివుంటుందన్నది పాఠకులకు ఒదిలేస్తున్నాం!



పచ్చి 'పదహారేళ్ళ' పడుచుపిల్ల దీప. తొలి చిత్రంతోనే యువ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. "అభం శుభం తెలియని నాబిడ్డకు. ఫిలింఫేర్ వాళ్ళ కబుర్లన్నీ శుద్ధ అబద్ధాలు" అంటూ బావురుమంది దీప తల్లి కాగడాశర్మకు ఫోన్‌చేసి. ఆమె కల్చరూ యింగ్లీషులో ప్రదర్శించిన 'వకాబ్లరీ' విన్న తర్వాత స్తంభించిపోక తప్పలేదు! శ్రీభూషణ్ తీసిన ఫొటో యిది!

మంచిపిల్ల మంజుల

ఈ సంచికలోనే 8 వ పేజీలో విజయవాడలో కుమారి మంజులకు జరిగిన అవమానం గురించిన వార్త నొకదాన్ని ప్రచురించాం. అది ప్రింటయిన తర్వాత పరిశ్రమలోని ఒకరిద్దరు ప్రముఖ నిర్మాతల్ని కలుసుకోవడం జరిగింది. మనోరమ హోటల్ దగ్గర నాగేశ్వరరావుగారు కార్లో వుండగా ఎవడో యువకుడు కక్షతో మంజుల ఒంటి మీద చెయ్యి వెయ్యడం అన్నది అసంభవం అన్నారు వారు. ఆ సంఘటన పూర్తిగా ఎవరో సృష్టించిన కల్పన అన్నారు. అసలు విజయవాడలో అలాటి సంఘటన ఏదీ జరగలేదన్నారు. పోతే జగపతీ వారి షూటింగు కృష్ణలంకలో జరుగుతుండగా కొంతమంది

(తరువాయి 15 వ పేజీలో)

ముఖచిత్రాలు : అన్నపూర్ణా వారి 'ప్రేమ లేఖలు'లో దీప: అదే చిత్రంలో జయసుధ

మద్రాస్ బై నైట్

మద్రాసు వాతావరణం మహా ముచ్చటగా వుండేది ఒకానొకనాడు. ముఖ్యంగా కామరాజు భక్తవత్సలం హయాంలో కడుసుందరంగా వుండేది నగరం. నించుంచే నీడపడే రోడ్లూ ఎక్కడ చూసినా పువ్వులూ చెట్లూ ప్రశాంతతా కనిపించేవి. అందుకే మద్రాసును 'గార్డెన్‌సిటీ' అనేవారు ఒకప్పుడు.

ఇప్పుడు చెట్లు సన్నగిల్లి పోయాయి. పువ్వులు ఎక్కడోకాని కనబడవు. ఈ రోడ్లకంటె అక్కడక్కడ ఆంధ్రా రోడ్లే కొంత మెరుగు అనిపిస్తూ వుంటాయి. ఇందుకు కారణం డి. యం. కె. ఎడ్మినిస్ట్రేషన్ కొంత, జనాభా విపరీతంగా పెరిగిపోవడం కొంత, దానితోబాటు దరిద్రం కూడా ఎంతో కొంత హెచ్చుస్థాయిలోనే తలెత్తడం కొంత, కారణాలుగా చెప్పుకోవచ్చు. 'పీక్ అవర్స్"లో ప్రధాన రహదార్లలో నిలబడలేం. నల్లటి పొగదుమ్ము ముఖంనిండా కొట్టి చక్కాపోతూ వుంటాయి లారీలూ బస్సులూ! కొత్తగా వచ్చిన వాళ్ళని వెళ్ళవలసిన చోటుకు తిన్నగా తీసుకుపోక వూరంతా తిప్పి తీసుకెళ్ళి రూపాయికి రెండు రూపాయలు కాజేస్తూ వుంటారు టాక్సీల వాళ్ళూ ఆటోల వాళ్ళూ. తెలుగొచ్చికూడా తెలుగు తెలియనట్టు నటించడం ఒక ఫాషన్ అయ్యిందీమధ్య. తమిళం తెలిసికూడా యింగ్లీషులో అధికృతను ప్రదర్శిస్తారు తెలుగువాళ్ళు!

తెలుగు వాళ్ళు తిరుపతినీ మద్రాసునూ సమానంగా గౌరవిస్తారు. తిరుపతిలో వెంకటేశ్వరస్వామివుంటే మద్రాసులో అంతకంటె ఎట్రాక్షన్ ఫిలిం పరిశ్రమ వుంది. తిరుపతి వెళ్ళిన టూరిస్టు బస్సులన్నీ విధిగా మద్రాసులోని తారల కొంపల ముందు ఆగవలసిందే. వూరంతా తిరిగి తిరిగి వాళ్ళని చూడవలసిందే.

కొత్తగా మద్రాసుకు వచ్చినవాళ్ళు వాళ్ళ పని చూసుకోవడం, దొరుకొడితే ఏదైనా సినిమాకి పోవడం తప్పితే మరేదీ కనబడదు బస్సులూ కార్లూ తప్పితే. అడయారు మర్రిచెట్టూ చచ్చిన కాలేజీ బ్రతికిన కాలేజీ అనిపోతూ వుంటారు అనేకమంది. సవేరా ఇంపీరియల్ ఆరున్ వగైరా పెద్ద హోటల్సులో జరిగే కేబరే డాన్సులకుగాని విందు వినోదాలకుగాని, మ్యూజిక్ అకాడమీలో జరిగే వైజయంతిమాల హేమమాలినిల నృత్య విన్యాసాలకుగాని కొత్తగా వచ్చిన సామాన్యులు పోలేరు. చాలామంది ఏరోజెక్కడేముందన్నది



బయలుదేరమంటోంది దేహం. ఆగు ఆలోచించుకోమంటున్నట్టుంది మనస్సు. కావలసిందిసుఖం పోగొట్టుకోకు అంటోంది దేహం. ఒక్కసారి నిలబడు మరొక్కసారి ఆలోచించుకోమంటోంది మనస్సు! పి. ఎ. పి. వారి "ఆలుమగలు"లో చూడవచ్చు ప్రేక్షకులు రోజారమణికి చెందిన యీ తికమక!

పట్టించుకోరుకూడా. ఇవన్నీ పుష్కలంగా డబ్బుండి ఖర్చుపెట్టగలిగినవారికే సాధ్యమన్నది కూడా సత్యం!

ఆంధ్రదేశపు నగరాల్లో మొన్న మొన్నటి వరకూ కనిపించిన సూర్యనారాయణపురం సీతాకోక చిలుకలూ షేరకవీధి మాణిక్యాలూ ఆ బారులుతీరి నించోవడాలూ మద్రాసువాళ్ళెరగరు. అయితే అక్కడున్న అలాటి అందాలూ ఆనందాలూ మద్రాసులో లేవా అంటేవున్నాయి. అంతకంటె ఎక్కువగానే వున్నాయి. కాని కాస్ట్లీ! ఈమధ్య ఒక యింగ్లీషు వక్ష పత్రిక మద్రాసు ఫిలింస్టూడియోల పరిసరాల్లో ఆడవాళ్ళు అయిదు రూపాయలకు కూడా దొరుకుతారని రాసింది. నిజానికిప్పుడు కాదు. ఏ పదేళ్ళ క్రిందటి సంగతో అది. ఆనాటి అయిదు యీనాడు యాభైకి పెరిగింది. ఫిలిం స్టూడియోల చుట్టూ కాలనీలు తయారయాక "వ్యాపారం" సన్నగిల్లింది. ఉనికి వేరైంది. కాగా ఆ పత్రిక చదివి ఫిలిం స్టూడియోల చుట్టూ తిరిగితే దొరికేది ఏదీవుండదు ఏకానిస్టేబులో అనుమానించి వేన్ ఎక్కించి తీసుకుపోవడం తప్పితే!

ఎమర్జన్సీ వచ్చిన తర్వాత మద్రాసులో బ్రోతల్ బిజినెస్ పడిపోయింది. ముఖ్యంగా "పబ్లిక్ ప్లేసెస్"లో. ప్రొహిబిషన్ ఒకటుంది గనుక సామాన్యుడికి 'మందు' అందుబాటుకాదు. మద్రాసులో వున్నవాళ్ళకీ కావాలనుకున్నవాళ్ళకీ పర్మిట్లు వున్నాయి గనుక తాగుతూ వుంటారు. ఏదెక్కడ దొరుకుతుందో అనుపాన్లు తెలుసు గనుక పోతూవుంటారు.

మద్రాసులో 'సుఖ' పడాలంటే రెండే రెండు దార్లున్నాయి. ఒకటి డబ్బుచల్లి సుఖపడడం. రెండోది ఇన్‌ఫ్లూయిన్స్ వుంటే ఫ్రీఛాన్సులు కొట్టడం! పూర్వం పెద్ద హోటల్సులో దిగి మనకేమి కావాలో ఎలాటిది కావాలో చెబితే అర్ధగంటలో పట్టుకొచ్చేవాళ్ళు వుండేవారు. ఇప్పుడా వసతి తగ్గింది పోలీసు నిఘావల్ల.

సినిమాల్లో చేరవామని వచ్చిన అమ్మాయిలు ఎందరో అవకాశాలు అంతగా రాకపోగా 'ఏదో రూపం'గా స్థిరపడిపోయారిక్కడ. "ఈజీ" సంపాదన మార్గం ఒక్కటేవుంది గనుక దానికి అలవాటుపడిపోయారు. సాయంత్రమైతే హాయిగా ముస్తాబవుతారు. తలనిండా మల్లెలమాలలు కుక్కుకుంటారు. డబ్బిచ్చేవాడూ యివ్వగలిగేవాడే కాదు, కాస్తనచ్చినవాణ్ణీ నవ్వించి కవ్వించగల వాణ్ణీ తెమ్మంటారు "అంగ" రక్షకులతో. ఈ రకానికి అలవాటు పడ్డ అమ్మాయిల్లో కంపెనీకోసం కాస్త మందు దట్టించగల నాగరికతకూడా వుంది. మందూ మల్లెలూ మురిపాలూ మూలుగులూ చికెన్ మటన్ అన్నీ నవ్యంగా సాగిపోతాయి. సాధారణంగా మోసం వుండదు. అక్రమం వుండదు. వచ్చినవాడికి సుఖం ఎంత అవసరమో యిచ్చేదానికీ అంతే అవసరంగా స్వీకరిస్తుంది సమయాన్ని!

ఈ నైట్ క్వీన్స్‌లో రెండు రకాలున్నారు. మొదటి రకం ఆర్థికంగా అంతస్తులేనిది. అంతకంటె వేరే "బ్రతుకు" మార్గంలేనిది. రెండోరకం ప్రఖ్యాతీ ఆర్థిక సంపదా పేరూ పలుకుబడీ అన్నీ వున్నది. అయిదు లక్షల బంగళాలో అయిదువేలకు తక్కువకాకుండా వస్తే ఒప్పుకునేది. ఈమెకు వచ్చేవాడి మనస్సుతో నిమిత్తం లేదు. అతడికి కావలసింది యిస్తుంది. తనకేదీ అక్కర్లేదు, అనుకోకుండా ఆసమయానికి సంచలనం పుట్టి కావాలనుకుంటే తప్ప! యీ బాపతు వాళ్ళలో తారలూ వున్నారు తారలుకాని సుందరాంగులూ వుంటారు. ఇంటిమీద యిల్లుకడుతూ వుంటారు. కారు మార్చి కారు కొంటూ వుంటారు. డి. ఎం. కె. ప్రభువులు వెలుగులోకి వచ్చింది యీ ఫిలింపరిశ్రమ నుంచే గనుక, పడిపోకముందు చాలామంది "రాజకీయాలు" యీ కొంపల్లోనే సాగుతూవుండేవి. నాయకులమధ్య పరస్పర ప్రేమలూ, పరస్పర వివాదాలూ, పరస్పర విద్వేషాలూ, పార్టీలు వేరైపోవడాలూ, జెండాలు మారడాలూ దాదాపు యీకొంపల్లోనే జరిగిపోయాయి అంటే అత్యుక్తి కాదు. తమిళ సినిమా హీరోలకు "హీరో పాపులారిటీ" ఎక్కువ. ఏహీరోయిన్ను పెట్టాలో ఏపిల్లను మరో పాత్రకు పెట్టాలో అన్నీ వీళ్ళే శాసిస్తారు. నిర్మాతలు తలఒగ్గి వింటారు. అంతేకాదు, యీ హీరోలకు రాజకీయంగా కూడా ప్రజల్లో ఎంతో ప్రాబల్యం వుంది. డి. ఎం. కె. పార్టీకి యీ హీరోల బలం ఎంతగానో ఉపయోగపడింది. వచ్చిన కలతలన్నీ— నిజం చెప్పాలంటే—యీసీతాకోక చిలుకల కొంపల్లో స్టార్టయినవే. ఒక హీరోకి చెందిన రంభను మరోమంత్రిగారు ముట్టుకున్నారు. మంత్రిగారు సర్వస్వంగా (ఆ రాత్రికి) భావించిన ఊర్వశిని హీరోగారు ఎగరేసుకుపోయారు. ఇవీ అసలు కథలు. ఈ కథలు చెప్పుకోలేరు

(తరువాయి 15వ పేజీలో)

పరకాయ ప్రవేశం



నువ్వు లాక్కుంటున్నావు నాకూయిష్టమే కాని నీకున్నంత తొందర నాకూ వుందని నువ్వనుకోకూడదు అన్నట్టుగా కాస్త బెట్టుసరి ప్రదర్శిస్తారు భామలు. గుండెలకు గుండెలు చేరువైన తర్వాత బెట్టు యిష్టంగా ముదిరి ఆక్రమణలకూ దురాక్రమణలకూ దారి తీస్తుంది. దురాక్రమణలో పుట్టినంత తిమ్మిరి ఆక్రమణలో పుట్టదు! ఆక్రమణ సర్వసహజం. దురాక్రమణ థ్రిల్లుకి మరింత కారణం!

షావుకారు జానకిగారికి నమస్కారం!

నమస్కారం! రండి రండి. అంతా బాగున్నారా? కాఫీ? ఆర్ టీ! ఎనీ థింగ్?

నో! నో! ఇప్పుడే తాగాను!

తాగరనీ తాగలేరనీ అడగలేదు. మా యింట్లో తాగాలి....తీసుకోండి! ఏమిటి విశేషాలు?

ఏమున్నాయి! బిజీయా?

ఆ! పెద్ద బిజీ ఏమీలేదు. ఈ మధ్య చిత్రాలు తగ్గించుకున్నాను. తెలుసుగా?

అదేమిటి? ఎందువల్ల?

ఏదో చేసినంతకాలం చేశాను. కష్ట పడినంతకాలం కష్టపడ్డాను. కావల సింది సంపాదించుకున్నాను. ఎంత సంపాదిస్తే మాత్రం దాని కంతే ముంటుంది! ఇంకా యింకా సంపాదించాలనే వుంటుంది. ఇంక చాలు అక్కర్లేదనుకున్నాను. సంవత్సరానికి నా ఖర్చు కెంతడబ్బు కావాలో ఆ డబ్బుకు సరిపడా వచ్చే చిత్రాల్ని ఒప్పుకుంటున్నాను. హాయిగా యింకరెస్టుగా వుండాలనుకున్నాను....

బాగుంది! మీ ఆత్మ సంతృప్తికి జోహారు! కాని మీరు రెస్టుగా వుంటున్నారంటే నమ్మలేను. మీ తత్వం కాదది!

అవుననుకోండి! ఇదివరకు అంతే! ఊరికే కూర్చునేదాన్ని కాదు. ఏమైనా ఇప్పుడా నిర్ణయానికి వచ్చేశాను. బహూశా వయస్సుకూడా కారణం కావచ్చుగా! అమ్మమ్మనై పోలేదూ!

మనవలు పుట్టినంత మాత్రంచేత అందరూ అమ్మమ్మలు కారు. ఏమీ అనుకోకపోతే చెబుతాను—మీకున్నఎత్తుపల్లా లెందరికున్నాయి యిప్పుడొస్తున్న కుర్రకారులో?

మొదలెట్టారూ పాట! అదంతా మీకు నామీదవున్న అభిమానం. నిజంగా అదృష్టవంతురాల్ని- నన్నెరిగిన నలుగురూ నా గురించి యిలా అంటుంటే గర్వంగానే వుంటుంది. ఏమైతేమాత్రం ఏంలాభం—మీతెలుగువాళ్ల అనాడూ యీనాడూకూడా నన్నంతగా నెత్తిన పెట్టుకోలేదుగా ?!

అది వాళ్ళ ఖర్మ! మీ తెలుగువాళ్ళు అని నన్నంటారేమిటి? నేను మీతెలుగువాణ్ణే!

అది నిజం! మాటకు మాట తిప్పి కొట్టడంలో మీ అంతదాన్ని కానుగా నేను! ఇంకేమిటి....ఎలావుంది దేశం?

మీరే చెప్పాలి. రెస్టుగా కూర్చోదల్చానని చెప్పి రాజకీయాల్లో దూరారేమిటి? ఇందిరా కాంగ్రెస్సా?

ఏం! కాకూడదా?

కావచ్చు! కాని దేశం దేశమంతా ఆమెను దుమ్మెత్తిపోస్తుంటే ఇప్పుడు మీరామెను సమర్ధించడం యేమిటి? సాటి ఆడదనా?

ఏం! కాకూడదా? సాటి ఆడదాన్ని సమర్ధించకూడదా? ఇంతమంది పెద్దవాళ్ళూ మొనగాళ్లూ ఆమెను పదవిలోంచి దింపేద్దా మనుకుంటే అది అన్యాయం అని చెప్పడం నా బాధ్యత కాదా? చెప్పదగిన పొజిషన్‌లో లేనా?

మీ పొజిషన్ గురించి నాకు సందేహం లేదు. కాని ఆవిడగారు ఎమర్జన్సీ డిక్లేర్ చెయ్యడమూ ప్రెస్‌మీదసెన్సారు విధించడమూ, కాన్‌స్టిట్యూషన్‌కి పంగనామాలు పెట్టడమూ యివన్నీ బాగున్నాయా?

ఇప్పుడామెను ఎదిరిస్తున్న పెద్దపెద్దలూ దిగిపొమ్మంటున్న మొనగాళ్ళూ తక్కువ తిన్నారా? పదవిని నిలుపుకుందుకు రేపు యీమెకంటె వాళ్లెన్ని అకృత్యాలు చేస్తారో అదికూడా ఆలోచించండి. రెండు చిత్రాలు తగ్గేటప్పటికే తార తనసర్వస్వం పోయిందనుకుని కుళ్ళిచస్తుందే - అటువంటిది తన అంతస్తు పడిపోతోందంటే ఎవత్తి నిలబెట్టుకుందుకు ట్రై చెయ్యదు? ఎవడు ట్రై చెయ్యడు?

అంతస్తు నిలుపుకుందుకు పరువుగా రాజీనామా చెయ్యొచ్చు. తిరిగి ఎన్నికల్లో నిలబడవచ్చు. ప్రజాభిమానంతో మళ్ళీ పైన కూర్చోవచ్చు. అంతేగాని కనీసపు నీతి కూడా లేకుండా అపోజిషన్‌వాళ్ళ నందర్నీ జైళ్ళలోకి తోసేసి రాజ్యాంగాన్ని రూపుమాపేసి యిన్నిన్ని అకృత్యాలు చెయ్యకూడదుగ?

ఒకరు చేస్తున్నది మరొకళ్ళ దృష్టిలో అకృత్యంగా కనబడకపోతే సృష్టికి చరిత్రే లేదసలు. తాను చేసేది ప్రతిదీ సకృత్యమనే చేస్తాడు ఎవడైనా. కాదంటేనే భరించలేడు. తిరగబడతాడు. ఆవిడా అంతే!

ఏమైనా ఇందిరాగాంధీ దేశాన్ని సగం డిక్టేటర్ షిప్పులో పెట్టిందిప్పుడు. రేపు యింకా గెలిస్తే యింకా మునిగిపోతుంది మన బ్రతుకు. కాగా మీలాటి "ఇన్‌టిలిజన్సియా" పొరపాటు దారి తొక్కకూడదు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మీరు చెయ్యవలసిన కృషి కూడా మీరు చెయ్యాలి!

బోడి! ఎవడండీ యీ దేశంలో ప్రజాస్వామ్యం నిలబెట్టడానికీ పేదవాడు బాగుండడానికీ శ్రమ పడ్డది! అన్నీ పగటి కలలు. పగటివేషగాళ్ళ లెక్చర్లు. దేశం ఎవడొచ్చినా ఎవడుపోయినా ఎప్పుడూ యిలాగే వుంటుంది. నేను పుట్టినప్పట్నుంచి చూస్తున్నాను. ఇలాగే వుంది! ఇందిరాగాంధీకి పెద్ద పెద్ద బంగళా లున్నాయి. మొరార్జీకి లేవా? జగ్‌జీవనరామ్‌కి లేవా? ఎవడికి లేవు యిన్ని కబుర్లు చెప్పే మీకు లేవుగాని! హాయిగా ఆశయాలకో దండం పారేసి అధికారంలో వున్న వాళ్ళని సమర్ధించెయ్యండి. నేడు కాకపోతే రేపైనా కొనుక్కుంటారు ఓ కారు!

అది నిజమే అనుకోండి! బ్రతుకు తెరువుకు దగ్గరదారే మీరు చెప్పింది. ఇంతకీ ఆశయాలకో దండం పారేసి అంతరాత్మను అట్టడుక్కి తొక్కేసి యింకా ఎంతని ఏమిటని సాధించుకోబోతున్నారు మీరు?

ఎవరు ఏది ఎందుకు చేసినా అన్నిటికీ కారణాలు చెప్పరు. చెప్పవలసిన పని లేదుకూడా. అంతరాత్మ అట్టడుక్కి తొక్కేసుకున్నవాళ్ళు పని గట్టుకుని ఆ రహస్యాన్ని కక్కేస్తారా ఎక్కడైనా మీపిచ్చిగాని!

నేను ఒకటి అడుగుతాను ఒప్పుకుంటారా?

అడగండి!

మీకున్నది నిజానికి ఇందిరమీద భక్తికాదు?

కాకపోవచ్చు!

ఆవిడ పోలసీలమీద అనురక్తి కాదు....

కాకపోవచ్చు!

మరి దేనికి మీకీ రాజకీయాలు?

మీకు దేనికి?

నాకు కొన్ని ఆశయాలున్నాయి. దేశం భవిష్యత్తుకు చెందిన కోరికలున్నాయి.

సింగినాదం! మీకు స్వంతానికి ఉపయోగపడనిది మీ కెందుకు? అయానం తప్పితే!

అసలు సంగతికి వచ్చేస్తాను. మీరు శివాజీ ప్రక్కన ఎక్కువగా నటిస్తున్నారు. శివాజీ ఇందిరా కాంగ్రెస్ ఇప్పుడు. ఆయనతో కలిసి ప్రచారం చేస్తే ఆయన మెప్పు మరింతగా లభిస్తుంది. మరి నాలుగు పిక్చర్లొస్తాయి! అంతే గదా!

కావచ్చు— కాకపోవచ్చు— అయితే తప్పేమిట?

స్వార్ధం తప్పితే పరమార్ధం ఏముంది అందులో?

స్వార్ధం లేని వాడెవడు?

జయప్రకాష్!

ఒప్పుకుంటాను. ఇంకొకడి పేరు చెప్పండి!

నేను!

మీ ముఖం! మీకు స్వార్ధం వుంటే ఎంత - లేకపోతే ఎంత - అవకాశాల్ని ఉపయోగించుకోవడం తెలియనప్పుడు!

ఇంతకీ ఎవరూ లేరంటారా నిష్కామ కర్మగా దేశశ్రేయస్సు కోరేవాళ్ళు?

గాడిదిగుడ్డు అన్నది సామెత తప్పితే నిజంగా గాడిదలు గుడ్లు పెట్టవు. నేతిబీరకాయలో నెయ్యి దొరకదు!

కాగా, యీ దేశం భవిష్యత్తు?

దాన్ని గురించి మీకనవసరం? రేపటికి మీకు బువ్వ వుందా లేదా? అది ఆలోచించుకోండి. సంపాదించుకోండి! రాజకీయాలు తిండిపెట్టవు మీబోటి గాళ్ళకి!

(తరువాయి 15 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

ఎం. ఎస్. ప్రసాద్-సూళ్ళూరుపేట

మావూళ్ళో రంగనాథ్ రిక్రియేషన్ క్లబ్ పెట్టాము. మిమ్మల్ని పిలిస్తే వస్తారా?

ఇప్పుడిప్పుడే పైకొస్తున్న వాళ్ళని పాడు చెయ్యడానికి మీ అంతవాళ్ళు లేరు. అప్పుడే ఏమంత ముంచుకొచ్చిందట కీర్తికాంత రంగనాథ్ మీదికి!

కురుక్షేత్రం ఆంధ్రాలో కంటె బెంగుళూరులో బాగాపోతోంది. కారణం?

అయినదాన్ని అయినవాడు అంతగా అభిలషించడు ఎంతో కక్కూర్తి అయితే తప్ప. ట్రిప్లికేన్ స్టార్ థియేటర్ సెంటర్‌కి వచ్చి నిలబడండి మీరు. "పంజాబీ పిల్ల వుంది కావాలా?" అన్నాడనుకోండి ఒకతను. ఎగిరి గంతేస్తారు. తెలుగుదంటే మీకు తెలిసిందే గదా!

మోహన్‌కుమార్—విజయవాడ

మీరు ఎలాగూ కింటెస్టు చెయ్యరు. కనీసం మీ మంజులచేతనైనా పోటీ చేయించకూడదూ మా విజయవాడలో పార్లమెంటు సీటుకి?

చేయించవచ్చు. కాని మురహరి మీద మనకి కాస్త గౌరవం ఏడిచింది. మా మంజుల తన వేదికమీద తాను నిలబడక మురహరివేదికమీదకు లంఘించి ఉపన్యాసం పేరుతో లంగా రెండుసార్లు దూడించి ఓణీ ఒక్కసారి గాలికి ఎగరేసిందా....ఇక ఆ తర్వాత బాధ్యతలు మనం వహించలేం,ఇందిరా గాంధీ చెప్పిన "వైలెన్సూ" సంభవమే —ఆ కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డమూ సంభవమే!

ప్రభ కంటె "తీర్పు" సుజాత వంద రెట్లు మెరుగు. ఎందుకంతగా ముందుకు రాలేక పోతున్నట్టు?

ఒకప్పుడు రాజమండ్రీ మెరకవీధి కలకల్లాడుతూ వుండేది కన్నెపిల్లల్లాటి వాళ్లూ కాకలు తీరినవాళ్ళూ కలకల్లాడుతూ కంటికి నదురుగా షో చేస్తుంటే. మెట్లెక్కి ముందడుగు వేశామా అసలైన అందెగత్తె వెనక్కి వెనక్కి పోయేది తక్కినవాళ్ళని ముందుకు తోసేసి. సెలక్షన్‌లో మనకి ఒక ఉేస్టున్నది ఎలాగూ ఏడిచింది గనుక వెనక్కిపోయిన దాన్ని ముందుకులాగి "నువ్వే కావాల"ని చెప్పి డబ్బిచ్చేసి లోపలకు లాక్కున్న తర్వాత "ఎందుకు వెనక్కి పోయావు" అని అడిగితే "అందర్లోకీ నేనే బాగుంటాను గనుక వచ్చిన ప్రతివాడూ నన్నే చంపేస్తున్నాడు" అంది! కంగారు పడి దాన్ని బయటకు పంపించేసి అబాగుండని దెవరో దాన్నే పిల్చుకున్నాను ఆ తర్వాత! తక్కిన వాళ్ళ కంటె అందంగా వుండడం కూడా ముప్పే యీ రోజుల్లో! సుజాత గొడవ మనకు తెలియదు!

జి. యోగేశ్వర్రావు - రాజోలు

సెక్స్‌పై మీ అభిప్రాయమేమిటని అడిగితే అదితెలిసేంత వయస్సుందా నాకు అందట దీప. బొత్తిగా యేమీ తెలియదంటావా?

దీప సంగతి నాకు తెలియదుగాని కొత్తగా పైకొచ్చిన ఏతారకూ తెలియదు సెక్సు గురించి అంతగా! ఎవడు లోపలకు పోవాలో ఎంతిచ్చి పోవాలో నిర్ణయించేది అమ్మ. కాదంటే నాన్న. పట్టుమని నాలుగేళ్ళు కాకుండానే ముఖాలు ముద్దలై పోతున్నాయి కొందరికి పొక్కో పెట్టిక్కో కూడా తెలియకుండా! వాళ్ళని సెక్సు గురించి అడగడం కంటె మరో ఖర్మ వుండదు మనకు!

యం. వెంకటేశ్వర్లు —దువ్వ

కాగడాకు కృష్ణ పెట్టుబడి పెడుతున్నాడట. నిజమేనా?

నిజమైతే పత్రికను మరొకరికి పార్ట్నర్‌షిప్‌కు యివ్వాల్సిన ఖర్మెందుకు కాలుతుంది? అలాటిదేదైనా అక్కణ్ణుంచి కావాలని ఆశించే పరిస్థితే వస్తే నా బోటిగాడు వచ్చే జన్మకైనా పుట్టాలి అవంశంలోనో ఆకుటుంబలోనో!!

పి. సీతారామప్రసాద్ —దువ్వ

కాగడాలో కృష్ణకు హెచ్చరిక బాగుంది. మా అభిప్రాయం కూడా అదే. మీ సలహా కృష్ణ స్వీకరిస్తాడా?

స్వీకరించినా స్వీకరించినట్టు కనబడకూడదు హీరోలు! సలహాలు చెప్పగలంగాని లాభాలు తెచ్చి పెట్టలేం గదా? అవి ఎలా వస్తాయో ఎలాపోతాయో వాళ్ళకే బాగా తెలుసు!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

ప్రతిసారీ నా దగ్గర కాగడా తీసుకుని చదువుతాడు ఓ ఆఫీసరు. మొన్న ఓ కామెంట్ చేశాడు "మరీ స్టీరియో టైప్డ్‌గా తయారౌతోం" దని! మీ సమాధానం!

ఎంత అందగత్తె అయినా ఆడపిల్లలకు లంగాలూ ఓణీలూ మారుతూ వుంటాయే తప్ప "అసలు సరు"కన్నది ఎన్ని పార్లు తడిమినా అదే అని



సుఖంకోసం సంతోషంకోసం దగ్గరకు చేరరు కొందరావవాళ్లు. మీద మీదకొచ్చి ఏవేవో చేతికందిస్తూ వుంటారు అప్పుడప్పుడు అతగాడిచేత ఏ కొంపలోకూలద్రోయించడానికి. ప్రభ గిరిబాబు కౌగిల్లోకి చేరడానికి తగినంత కారణం వుందన్నది ఆ ముఖమే చెబుతోంది. "సావాసగాళ్ళ"లో ఒకరసమయ సన్నివేశం!

చెప్పండి. ఎక్కడ తడిమినా అదే అనికూడా చెప్పండి. "ఛా- ఛా- ఎప్పుడూ అదేసనా స్టీరియోటైప్డ పని" అంటూ ఒదిలేస్తాడా వచ్చిన దాన్ని ఓపికున్నవాడు— చటుక్కున లోపలకు లాగిపారేసి తలుపు రపామని వేసేసుకుంటాడే తప్ప!!

మా స్నేహితుడు ఒకాయన తన భార్యని "పాపా" అని పిలుస్తాడు. మీ మంజుల్ని మీరెలా పిల్చుకుంటారు?

పేర్లు పెట్టుకుని పిల్చుకుంటూ కూర్చోవడం సరైన "సరుక్కి" నిదర్శనం కాదు. పిలుపులతో పనేముంది చక్కచక్కటి కళ్ళుండి అదోలా ఏదో ఏదోలా చూసుకుంటూ మీద మీదకు లాగేసుకుని పైపైన పడిపోక! మా మంజుల ముందుకూర్చుని బలమైన మొదళ్ళు రెండూ దూడిస్తూ పైట జార్చేసి బుగ్గన వేలు పారేసి ఓకన్ను కొంచెం కొంచెం కొడుతూ అదోలా చూస్తే పెన్నక్కడ పారేసి పైనపడిపోతానేగాని "మంజులా! ఏమిటలా చూస్తున్నావు? ఎందుకలా దూడిస్తున్నావు...." అంటూ కూర్చోగలనా! మీ స్నేహితుడికి చెప్పండి "పాప" మరీ చిన్నదైతే ఆ తప్పు ఆయనదేననీ పెద్దదాన్నిచేసుకుని పిలుపులతో కాకుండా పరువాలతో ఆనందించమనీ!

సావాసగాళ్ళులో రాజమండ్రీ జాంపండులా జయచిత్ర రెండు మూడు చోట్ల యిచ్చిన జర్కులూ చూపించిన ఎక్స్‌ప్రెషనూ కుర్రకారుకు మతి చెడగొట్టేశాయంటే నమ్మండి. బొద్దుగా ముద్దొచ్చే అలాటి పడుచు పిల్లలు ఏ పల్లెటూళ్ళో వున్నారో చెప్పగలరా ఓ సారి పోయి రావాలని వుంది?

ఈడొచ్చి బొద్దుగా ఎదిగిన ప్రతి ఆడపిల్లా జాంపండులాగే వుంటుంది. వయస్సుతో బాటు ఒళ్ళు కూడా జున్నులా ఎదిగిన ఆడపిల్లలు పదింట అయిదు కొంపల్లో కనిపిస్తూనే వుంటారు మనకు. దానికోసం "ఏ పల్లెటూరంటూ" వెతుక్కు పోనక్కర్లేదు. రాగా పోగా సినిమాల్లో కనిపించిన పరువాలూ బరువులూ కనిపిస్తాయే గాని ఎగిరెగిరి సైకిలు మీదపోతున్న మీ వెంట బడవు. అంతే తేడా. కృష్ణ లాగ ఏదో ఉద్యోగం పేరు చెప్పి ఏదో ఒక కొంపలో ఓ పోర్షన్‌లోకి అద్దెకు చేరండి. ఆతర్వాత చూపులూ చూపులూ వేడీ వేడీ ఒకదాని వెనుక ఒకటి పడితే అదే వస్తుంది దొడ్డిదార్నో పక్కపోర్షన్ ఘడియ తెరచుకునో. అప్పుడప్పుడు పిల్లరాక పోవచ్చు— పిల్లస్కూలుకెళ్ళాక తల్లి రావచ్చు,సరిపెట్టుకోవాలి తాత్కాలికంగా !!

సపారెలక్ష్మి ఆనంద్ —ద్రోణాచలం

సినిమా తారలకూ జర్నలిష్టులకూ అవినాభావ సంబంధం ఏదో వుంటుందని ఒక పత్రికలో చదివాను. ఎంత వరకూ నిజం?

మేం వెళ్ళి వాళ్ళచుట్టూతిరగడం, ఆ సినిమాలో మీరు యింత బాగా చేశారంటే అంత బాగా చేసారని పోటాపోటీలు పడి పొగడడం, నిర్మాతలకు దయ వుంటే కాస్త కాఫీ యిస్తే త్రాగడం, ఆ తారకొక నమస్కారం చేసి చక్కారావడం, యివే మాకుండే అనుబంధాలు యీ రోజుల్లో! తారలకు తమతో పనుండి వచ్చేవాళ్ళతో అను

ఎడిటర్స్ మెయిల్

బంధాలు వుండవు. డబ్బిచ్చే వాళ్ళెందరో వచ్చి పోతుండగా దండగమారి ప్రశ్నలతో విసిగించే వాళ్ళు అవినాభావ బంధాలు పెంచుకోలేరు!

పావనగాళ్ళులో జయచిత్ర కృష్ణల కాంబినేషన్ డల్‌గా వుంది. సోగ్గాడు సోగ్గత్తెల కాంబినేషన్ నయమనిపించింది. ఏమంటారు?

నేనేమంటాను! కాదనవలసిన ఖర్మేమిటి నాకు!

నిన్ను ప్రేమిస్తున్నాను అని మగవాడు చెప్పినంత ధైర్యంగా ఆడది చెప్పలేదు. కారణం?

ఆడదానికి చూపు లెక్కువ. మాటలు తక్కువ. అమ్మో అదోలా కొంత కొంతయినా చూపులతో చెప్పి వుండకపోతే "నిన్ను నేను ప్రేమిస్తున్నాను" అని చెప్పగల ధైర్యం మగవాడికి మాత్రం ఎక్కణ్ణుంచి వస్తుంది? నిజానికి మగవాడే ఆడదాని కంటె పిరికివాడు. అసలు ఏ చూపూ చూడని ఆడదాన్ని అలా సడన్‌గా అడిగితే అర్ధంకాక అపార్ధం చేసుకుని మొగుడికో నాన్నకో చెప్పేస్తుంది కూడా!


ఎ. వీరబ్రహ్మాచారి—పెద్ద దేవులపల్లి

చక్రధారిలో ఘోరా భార్యలను చూస్తుంటే మీకేమనిపించింది? పక్కా వాటాలో చేరిపోతే బాగుంటుందనిపించలేదూ?

రెండు రోజులకోసారి చితగ్గొట్టే మొగుడు పదిహేను రోజులపాటు చితగ్గొట్టకుండా వుంటే ఒళ్ళు సలుపులు పుడుతుంది కొందరాడవాళ్ళకి! దెబ్బలు తినడంలో సుఖం ఏమిటో మనకి తెలియదు వాళ్ళకి తప్ప. అలాగే యిరవై నాలుగ్గంటలూ ఏదో ఒక కారణం అడ్డు పారేసుకుని ఏడవడం అలవాటు కొందరాడవాళ్ళకి. నవ్వమని బుజ్జగిస్తే మరింతగా ఏడుస్తారు వాళ్ళు! అదేమి సుఖమో అదీ అర్ధం కాదు మనకు! ఘోరా భార్యలు ఏడుపులకు మారుపేర్లు. ఏడిపించడం అన్నది ఘోరాకి ఒక్కడికే తెలుసు. మనవల్ల కాదు. మనం ఏడిపించలేం. ఏడుపులేనిదే వాళ్ళకి సుఖం వుండదు. మన ఏడుపేదో మనకున్న ఓపిక మేరకు ఏడిచేసి సుఖపెట్ట గలమేగాని వాళ్ళే తీరికూర్చుని వూరికే ఏడిచేస్తుంటే బుర్ర పాడై పోతుంది! మన కొద్దా పక్కవాటా!!

జయప్రదను చూడలేకపోతున్నాం. మరీ ఎండిపోతోంది ఎముకల గూడులా! ఎందువల్ల?

ఎండి పోతున్నావ్ ఎంత మాత్రం ఆడతనం కనిపించడం లేదని ఎదురుగా



అదృష్టమన్నది అందాన్నిబట్టిరాదు కొందరికి. అందానికితగ్గ సుందరమైన మనసున్న ఆడదాని భవిష్యత్తుకు అవే సంకెళ్లు అయికూర్చుంటాయి అప్పుడప్పుడు. కనుముక్కుతీరులోనూ కలకల్లాడే ఎక్స్‌ప్రెషన్స్‌లోనూ నేటి యే హీరోయినుకీ తీసిపోదు విజయలలిత. అదీగాక పైకి రావడానికి పరువాలు పనికిరావీ రోజుల్లో అనిపిస్తోంది వస్తున్న కొన్ని కొన్ని చిత్రాలు చూస్తుంటే! పి. ఎ. పి. వారి "ఆలుమగలు"లో మన నిర్మాతలకు ఒకరస దృష్టిని నేర్పుతుందని ఆశించవచ్చు!

కూర్చుని చెప్పగలిగే మగాడుండాలిగా? చెబితే "బూతు" అనుకుంటుందేమోనని యీనాటి నిర్మాతల భయం! పని తగ్గించుకుని కొంతైనా విశ్రాంతిలో పడ్డం మంచిదామెకు!

శోభన్‌బాబును అందాల నటుడు అందాల నటుడు అని తెగ రాసేస్తున్నారు కొందరు. కామెంట్?

మగవాడు సాటి మగవాణ్ణి అందగాడు అందగాడు అని తెగరాసుకున్నా తెగరుద్దుకున్నా ఒరిగేదేముంటుంది నలుగురూ నవ్వుకోవడం తప్ప. ఆడదాని అందాలు మగవాడికీ మగవాడిఅందాలు ఆడదానికీ కనిపించాలి గాని మగవాడి అందాల్ని మగవాడే మెచ్చుకుంటూ కూర్చునే చచ్చు రోజులు వచ్చేశాయి! ఏం చేస్తాం!! ఖర్మ!!

కమలాహసన్ బాలచందర్ భార్యనో చెల్లెల్నో కూతుర్నో లేవదీసుకుపోతే అప్పుడు తెలుస్తుంది అంతులేనికథ మన్మధ లీలలు ఎవరివౌతాయో! ఏమంటారు?

సినిమావాళ్ళు తమకు చెందవనుకుని తక్కిన వాళ్ళకి తీస్తూ వుంటారు కాకమ్మ కధలు. ఆ కధలు అప్పుడప్పుడు తమకే ఎదురుతిరిగి మీద పడతాయని గ్రహించరు. చాలా చోట్ల జరిగాయి ఆ కధలు పారిశ్రామికుల కొంపల్లో. బాలచందర్ కొంపలో జరిగితేనే ఆదర్శ మౌతుందంటారా!!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

యం. జి. రామచంద్రన్‌కున్న పాపులారిటీ వల్ల తమిళనాడులో ఆయనకు కొంత విజయం లభించవచ్చు యీ ఎన్నికల్లో అన్నారు గత సంచికలో. అంత పాపులారిటీ వుందా ఆయనకు?

సంసారి సాని అన్న తేడా లేకుండా ఆడదన్న ప్రతీదీ ఎగబడి ఛస్తుంది అతగాడంటే తమిళనాడులో. రెక్కాడినా డొక్కాడని మొగుళ్ళగతి వీళ్ళకక్కర్లేదు ఓటిచ్చి వేసి రమ్మంటే యం.జి.ఆర్ కి వేసి చక్కావస్తారు! సత్యసాయిబాబాకూ యం. జి. ఆర్‌కూ ఆడఫాలోయింగ్ జాస్తి! కారణం మనం చెప్పగలిగింది కాదు. మొగుణ్ణయినా ఒదిలేస్తానుగాని యం. జి. ఆర్. కి ఓటు వెయ్యకుండా వుండలేనంది ఒకావిడ!!

వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకీ పెద్దగా మెజారిటీ రాకపోవచ్చు. ఏ పార్టీకూడా పెద్దగా ఓడిపోక పోవచ్చు అన్నారు. ఏ పార్టీకీ మెజారిటీ రానినాడు ఏమిటి దేశం గతి?

ఒక సత్యాన్ని కన్‌సిడర్ చెయ్యకుండా తెలుసుకున్న విషయాల్ని బట్టి రాసేశాను ఆ సంపాదకీయం. దేశంలో వున్న ఓటర్లలో నూటికి యాభై మంది ఆడవాళ్ళు. దేశం ఎలా పోయినా మొగుడన్నవాడు ఏ గంగలో దూకినా వీళ్ళ ఓట్లు మాత్రం "సాటి ఆడదైన" యిందిరాగాంధీకే పడతాయి! ఇందిరకు వేసి పారేసొచ్చి జనతాకే వేశానని చెప్పెయ్యగలరు కూడా వీళ్ళు! కాగా, ఆడదిగా పుట్టిన యిందిర కాస్తఅదృష్టవంతురాలు. మెజారిటీ రావచ్చు!

శర్మాజీ! మీ ఓటెవరికి?

అపోజిషన్‌కి అని చెప్పేసి నానిర్భయత్వానికి గర్విద్దామనుకున్నాను. కాని కాస్త సిగ్గు పడ్డాను ప్రసాద్ ఆర్టు పిక్చర్సు అధినేత అనుమోలు వెంకట సుబ్బారావుగార్ని మీ ఓటెవరికి అని అడిగి—"జనతా పార్టీకి"అని ఆయన తడుముకోకుండా చెప్పెయ్యగానే! ఎప్పుడూ కలకలా నవ్వుతూ వుండే మనిషాయన. ఎంత తీవ్రంగా బాధపడిందో గత రాజకీయాలకు! అర్ధమై అనంతంగా ఆనందించాను!!

తను లేకపోతే తన పార్టీ లేకపోతే దేశం స్తంభించి పోతుందనీ కుక్కలుచింపిన విస్తరై పోతుందనీ బాధ పడిపోతోంది శ్రీమతి గాంధీ. ఏమంటారు?

ఔరంగజేబు కూడా సరిగ్గా యిలాగే అనుకున్నాడు. దేశం బాగుండడం కోసం సుస్థిరంగా ప్రభుత్వం సాగడం కోసం తమ్ముళ్ళని చంపించేశాడు. తండ్రిని జైల్లో పెట్టాడు. "దేశం కోసం దేశ పటిష్టత కోసం కాకపోతే తండ్రిని జైల్లో పెడతానా తమ్ముళ్ళను చంపిస్తానా?"అని ఔరంగజేబు ఎదురుపడి ప్రశ్నిస్తే ఏంచెప్పగలం మనం ఔననుకుంటామే తప్ప! పొలిటీషియన్స్ అన్నవాళ్ళు 'సెంటిమెంట్సును'ను ముందుకు తేకపోతే మూడు రోజులు రాణించరు!

పి. త్రిమూర్తులు—సామర్లకోట

ఢంకా మీద దెబ్బకొట్టి ఎవరూ ఊహించని చిత్రాలు తీస్తున్న కృష్ణ ఉత్సాహాన్ని రకరకాల హెచ్చరికలతో నీరు కార్పించడం మీకు తగదు. ఏమంటారు?

ఢంకామీద కొట్టమనండి—దేనిమీదైనా కొట్టమనండి. ఆ దెబ్బలవల్ల తనెంతవరకూ బాగుంటున్నాడు—తన వాళ్లు అనుకున్న వాళ్ళని ఎంత బాగా వుంచుతున్నాడు అని ఆలోచిస్తే సున్నకి సున్న హాళ్ళకి హాళ్ళే మిగులుతోంది.

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

కె. హరిప్రసాద్ బాబు—హైద్రాబాద్

శర్మాజీ! నలభై యేళ్ళు దాటితేనేగాని హీరో వయస్సు రాదన్నారు! మీకు హీరో వయస్సు రావాలంటే మరో ఆరేళ్ళు పోవాలన్నారు. కాగా మీవయస్సు 34. మీ కాగడా వయస్సు 21 సంవత్సరాలు అన్నారు. అంటే పదమూడేళ్ళకే మీరు రాత ప్రారంభించారా?

అవును. ఆంధ్రప్రభ వీక్లీ ప్రారంభించిన కొత్తలో కొన్ని మాసాలపాటు చిత్రప్రభ శీర్షికమీద నాపేరుంటుంది చూసుకోండి. అటూయిటూగా అదే వయస్సులో సోషలిష్టు పార్టీకి చిన్న నాయకుడుగా తయారై శ్రీ జయప్రకాష్‌తో ఆంధ్రదేశమంతా పర్యటించాను. ఆ కుర్రతనం అసలు మరపుకు రావడం లేదు! ఎందుకు ఎదిగానా అనిపిస్తుంది యిప్పుడు నాకు!

మా ఫ్రెండు యిలాకా ఒకావిడ వుంది. ఆఫ్‌కోర్సు—పిల్లల తల్లే అనుకోండి. మహాపతివ్రతలా పోజిస్తుంది. బూతుకాదుగదా శ్లేషకూడా భరించదు. కాని మీరన్నట్టు రోజుకు రెండుమూడు సార్లయినా 'రాల్చ' కోనిదే వుండలేదు! ఇలాటి వాళ్ళని ఏమనాలి?

ఆవిడ ఒకత్తేకాదు. అలాటివాళ్ళు చాలామంది వున్నారు. బూతుపనికి సిద్ధమైనంతగా బూతుమాటకు గాని శ్లేషమాటకుగాని తట్టుకోలేరువాళ్ళు. శ్లేషలో వున్న సొంపుకన్న చీకట్లో దొరికే సుఖమూ పవిత్రతను గురించిన బుకాయింపే ముఖ్యం వాళ్ళకి. మాంసం తింటున్నామని (దుమ్ములు మెళ్ళో కట్టుకుని తిరుగుతామా అన్నాడొకాయన. దుమ్ముల మాల మెళ్ళోవేసుకుని తిరగే పార్వతీపతికన్న పవిత్రులు మరి వీళ్ళు!!

భక్తకన్నప్పలో "ఆకాశం నానడుము నెలవంక నానుదురు" అంటుంది వాణిశ్రీ. తదితరమైన సైజుల్ని గురించి చెప్పలేదు. మీరు చెప్పగలరా?

వాణిశ్రీమీద ప్రయోగించను నావర్ణన. అపర్ణకో గిరిజారాణికో అన్వయించుకోండి. ఆకాశమంత నడుము వున్నప్పుడు తక్కింది బంగాళాఖాతమంత వుండడం న్యాయం. తక్కినవి హిమవత్పర్వతాలతోనూ బొడ్డునుమాత్రం గుంటూరుపెద్దబావితోనూపోల్చుకోండి. అటువంటామెకు దొరికేవాడు మాత్రం తప్పకుండా "లేస్తే" అతల సుతల తలాతల రసాతల పర్యంతం ఆక్రమించుకోగల మొనగాడై వుండాలి. హాఫ్ బాటిల్ తర్వాతనే సాధ్యమా విక్రమ విశ్వరూపం!!



ముఖంలో కోపం కనిపించని అట్లకాడవల్ల వచ్చే ముప్పుండదంతగా. కళ్ళల్లో కళ వుంది. పెదవుల్లో ప్రేమ కనిపిస్తోంది. అట్లకాడ తాత్కాలికంగా వున్న ఏఅభ్యంతరాన్నో ఆటంకాన్నో మాత్రమే సూచిస్తోంది. అమెకుకూడా సమయం చిక్కిన తర్వాత అట్లకాడ అడ్డం అదే పోతుంది! సాగర్ వారి "స్నేహం"లో చూస్తారు ప్రేక్షకులు యీ హలాన్నీ అట్లకాడనూ!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

ఖచ్చితంగా చెప్పాలి —ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందా జనతా గెలుస్తుందా?

ఎవరిమీద జనానికి అసహ్యం వుంటే వాళ్లు ఓడిపోతారు. ప్రజలకి కావలసింది ఏంకావాలన్నది కాదు. ఎవరికి బుద్ధి చెప్పాలన్నది మాత్రమే. "People vote their Resentment, not their Appreciation The Average man doesnot vote for anything, but against some thing" అన్నాడు ఏనాడో మహానుభావుడు విలియం బెన్నెట్‌మన్రో!

నా ఓటు ఎవరికి వెయ్యామంటారు? మీ సలహా?

ఎవరివల్ల ప్రజాస్వామ్య సుందరి పసుపు రాసుకుని స్నానంచేసి పట్టుపావడా పట్టుఓణీ వేసుకుని సమున్నత సుందర దరహాస వీచికల్ని విరజిమ్ముతుందో వారికి! నన్ను చెడిపోయినదాన్నిగా చిత్రిస్తావా నీజిమ్మడ చూసుకో విన్నేం చేస్తానో అంటూ చిరిగిన కాస్తచీరా పైకెత్తి కారాకిళ్ళీతో ఊరినఉమ్మి రోడ్డుమీద తుపుక్కున కక్కి మీదమీదకొచ్చే వాళ్ళకి మాత్రం కాకూడదు!

మొరార్జీ ఒకప్పటి ఉప ప్రధానమంత్రి. జగ్‌జీవన్‌రామ్ మొన్నటిదాకా అగ్రశేణి మంత్రి. సంజీవరెడ్డి అంటారా ఒకనాటి స్పీకరు. వెనుకవున్న మహామహుడు జయప్రకాష్. జనతాపార్టీ గెలిస్తే ఎవరౌతారు ప్రధానమంత్రి?

ఇప్పుడు జరుగుతున్నది ఉత్తర గోగ్రహణం. ఇందులో గెల్చినతర్వాత దక్షిణ గోగ్రహణం. అంతకష్టంకాదు. జయప్రకాష్‌కు పదవీ వ్యామోహం వుంటే ఏనాడో అయివుండే వాడు ప్రధానమంత్రి!

గోల్డు కంట్రోల్ పెట్టిన సెంటిమెంటు లేని పెద్దమనిషి మొరార్జీకంటె ఇందిరాగాంధీయే వెయ్యిరెట్లు మెరుగు అంటుంది నా స్నేహితుడి భార్య. మీ వ్యాఖ్య?

వెధవ బంగారం గురించి నాకు బాధలేదు. అన్యాయంగా నా మొగుణ్ణి కటకటాల్లోకి తోసెయ్యకుండావుండే వాళ్ళు ఎవరుంటే వాళ్ళకే నాఓటు అంది నా స్నేహితుడి భార్య!!

జగ్‌జీవన్‌రామ్ పదేళ్ళపాటు ఇన్‌కంటాక్సు కట్టలేదు గనుక జనతాపార్టీ నెగ్గితే మనమూ కట్టనక్కర్లేదు. కనుక జనతాకే మన ఓటు అంటున్నాడు ఓ మిత్రుడు. మీరేమంటారు?

పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టవుతుంది మనపని. మన్ని సమర్థించ డానికీ మనకుళ్ళు కప్పిపుచ్చి ఉపన్యసించడానికీ మనకోఇందిరాగాంధీ ఎక్కడుంది అని అడగండి! వుంటే మంచిదే! దొంగలూ దొంగలూ పంచుకోగా లేనిది మనమెందుకు పంచుకోకూడదు కొన్ని కొంపలైనా!!

నా ఓటు ఇందిరా కాంగ్రెస్‌కే అంది నా ఫ్రెండ్ భార్య ఒకావిడ. ఏమిటావిడకు ఇందిరంటే అంత ప్రేమ?

కొంతమంది ఆడవాళ్ళు మొగుళ్ళని ప్రేమిస్తారేగాని ఏడాదికి ఆర్నెల్లయినా అతగాడికి దూరంగా వుండాలని కోరుకుంటారు! సృష్టి ధర్మాల్లో ఒకటే యిదికూడా!!

ప్రజాస్వామ్యం బ్రతకాలంటే జనతా పార్టీకే ఓటు వెయ్యాలి. ఒప్పుకోవాలిమీరు. ఏమంటారు?

రాజకీయాలు పదవీ వ్యామోహాలకు చెందినవి. పదవికోసం ఎవరు ఏమైనా చేస్తారు ఓట్లేయించుకున్న తర్వాత. అందుకే అన్నాడు విల్ రోగర్స్ "There is no more independence in politics than there is in jail-" అని!!

హీరోయిన్లను హీరోలు మేకప్ రూముల్లో బ్రహ్మాండంగా అనుభవిస్తారని చెప్పుకుంటారు. నిజమేనా?

ఆడ తారలందరూ ఔట్‌డోర్ షూటింగులకు పోయిరావడం మొదలెట్టిన తర్వాత హీరోలు హాయిగా పెళ్ళాలతో కాపురాలు చేసుకుంటున్నారు. ఓ హీరోయినుకు చెందిన గుంటూరు సుదర్శన్‌కథలు వినికూడా కక్కుర్తి ఆపుకోలేక మేకప్‌రూము పాడుచేశాడు ఓ హీరో యీమధ్య కాస్త మందు మత్తుగా దట్టించి. పొక్కులూ గిక్కులూ అన్నీ అరిగిపోయి చితికిపోయాయి రసి కారుతూ. మర్నాడు నాకు మా డాక్టరు చెప్పాడు అతగానికి ప్రమాదమేమీలేదుగాని కాస్త సిఫిలిస్ తగిలిందని! పదిహేనురోజులు బాధపడింది సంగతి తెలియక అతగాడి పెళ్ళాం నామొగుడు నా దగ్గరకురాడేమిటనీ నిర్లక్షంగా చూస్తాడేమిటనీ!

సుకన్య ఏం చేస్తున్నట్టు? పదిమందిలో ప్రముఖ తారగా బ్రతికిన అంతస్తు గల ఆడది నాలుగ్గోడలమధ్య ఎలా మనగలుగుతున్నట్టు?

సుకన్య హేమంతంలో వసంతం అని ఓనవల రాసింది. నవలమీద సుకన్యాదేవి అని వేసుకుందిట. దేవి బాగుండలేదు నాకు అన్నాను నేను. కొడతాను నిన్ను అంది లాలనగానే. నవల పూర్తయింది. బాగా రాసిందనీ మంచిసరుకు చూపించిందనీ అంటున్నారు ప్రూఫు

(తరువాయి 10 వ పేజీలో)



అంత చక్కటి ఒళ్ళున్నపిల్ల మరీ అంత మీదిమీదికొచ్చి కళ్ళల్లో కమ్మటి నోరుకలిపి కిలకిలా నవ్వుతుంటే, మగవాడి మనస్సుకి అఘట్టం పెళ్ళయిన తర్వాత వచ్చే తొలికొత్త సంక్రాంతి కంటె గుబులు పుట్టించక తప్పదు. అక్కినేని అనుభవాలున్నవాడు గనుక తమాయించుకుని తాపీగా నిలబడగలిగాడేగాని అదే మరో కొత్త కుర్రాడైతే చటుక్కున చెట్టు చాటుకి లాగెయ్యడా—చీర దూరంగా విసిరెయ్యడా!? "ఆలుమగలు"లో దృశ్యం!

ప్రస్తుతానికి లేదు

కృష్ణ ఛత్రపతి శివాజీ నిర్మాణం ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నాడు. "ఎందుకని?" అని అడిగాడు కాగడా శర్మ. "మీరే రాశారుగా తియ్యొద్దని?" అని ఎదురు ప్రశ్న వేశాడు కృష్ణ. "నీ బాగు కోసమే బాబూ" అన్నాడు శర్మ. మొత్తంమీద "ప్రస్తుతం శివాజీ లేదు. కథా కమామిషూ అన్నీ సవ్యంగా పకడ్బందీగా రెడీ అయితే అక్టోబరులో మొదలుపెడతాను—యీలోగా హర్రీ బర్రీగా ఏదీ చెయ్యదల్చుకోలేదు" అన్నాడు కూడా. అమితాబ్ బచ్చన్ నటించిన 'అదాలత్' హిందీ చిత్రాన్ని తెలుగులో తియ్యబోతున్నాడిప్పుడు. తనూ విజయనిర్మలా బహుశా దీప నటిస్తారు. "బలే దొంగలు"చిత్రంలో వలె మంచి వైరైటీ వుంది 'అదాలత్' కథనంలో. తక్కిన కాస్టింగ్ ఎవరు అన్న ప్రశ్నకు జవాబిస్తూ కృష్ణ "కురుక్షేత్రంలో వున్నవాళ్ళెవరూ వుండరు" అన్నాడు. "రెండు సీన్లకు కూడా ముప్ఫయ్ వేలు తీసుకున్నవాళ్ళున్నారు కురుక్షేత్రంలో. ఇప్పుడు మళ్ళీ యిందులో చెయ్యమంటే అలాగే అడుగుతారు. అందుకని వాళ్ళ గొడవ లేదీ చిత్రంలో" అంటూ కమ్మగా నవ్వాడు కృష్ణ.

కొత్త రక్తం మహిమ

జన్మ జన్మల బంధం పూర్తి అయింది. మార్చి 25న విడుదల అవుతుందట. గమ్మత్తేమిటంటే జగపతీ వారు అక్కినేనితో నిర్మిస్తున్న 'బంగారు బొమ్మలు' కథ కూడా అటూ యిటూగా యిదేనట. బంగారు బొమ్మలు జన్మ జన్మల బంధం విడుదల తర్వాత గాని విడుదల కాదు. రెండు కథలూ ఒకటే ఎలా అయాయి అన్నది పెద్ద ప్రశ్న!

వివరాలకు పోతే వినబడే తెర వెనుక కథ యిది!

కొన్నేళ్ళ క్రితం దర్శకుడు పి. సి. రెడ్డి ఓ కథ చెప్పాడట జగపతీ ఆఫీసులో. ఆ కథ నచ్చింది రాజేంద్ర ప్రసాద్‌కు. కాని అప్పట్లో తీద్దామనుకోలేదు. తర్వాత ఆ కథ నచ్చింది గనుక ఆత్రేయకుచెప్పి రాయించుకుని బంగారు బొమ్మలు ప్రారంభించారు. యీలోగా, ఏనాడో జగపతీ ఆఫీసులో పి. సి. రెడ్డి తను చెప్పిన కథను వాళ్ళు తీస్తున్నారని తెలియక జన్మ జన్మల బంధంగా మరో నిర్మాత చేత తీయించడు. ఇందులో కృష్ణా వాణిశ్రీ ప్రధాన పాత్రధారులు, పి. సి. రెడ్డి తమకు చెప్పిన కథను తన దర్శకత్వంలోనే తీస్తున్నాడని తెలియక జగపతీవారు ఆ కథను బంగారు బొమ్మలుగా ప్రారంభించి దాదాపు పూర్తి చేశారు. నిజానికి యిందులో ఎవరితప్పూలేదు. ఆ కథను పి. సి. రెడ్డి తీసేస్తున్నారని జగపతీకి తెలియదు. జగపతీవారు ఒకప్పుడు తను చెప్పిన ఆ కథనే తీస్తున్నారని శ్రీ రెడ్డికి తెలియదు. కాగా రెండు కథలూ అటూ యిటూగా ఒక్కటే. జన్మ జన్మల బంధం ముందుగా విడుదలౌతోంది. ఇదంతా అక్కినేని అమెరికా వెళ్ళి కొత్త రక్తం ఎక్కించుకుని వచ్చిన ముహూర్తబలం!

అవమానానికి అవమానం!

జగపతీ వారి బంగారు బొమ్మలు షూటింగ్ మానికొండలో జరిగింది కొంత. అక్కడ నాగేశ్వరరావూ మంజులా పాల్గొన్నారు కొన్ని ముఖ్య ఘట్టాల్లో. షూటింగ్ చూడ్డానికొచ్చిన ఓ యువకుడు ఏదో మాట్లాడితే ఆ యువకుడ్ని అవమానించింది మంజుల. అంతే! సాటి యువకులంతా ఆ యువకుణ్ణి తెగ దెప్పిపొడిచారు "యింక నువ్వు బ్రతకడం దేని"కని! ఆ యువకుడికి ఆగ్రహం ముంచుకొచ్చింది. చావో బ్రతుకో తేల్చుకోవాలనుకున్నాడు.

విజయవాడ మనోరమ హోటల్లోంచి క్రిందకు దిగి కారులో బయలుదేరుతున్నారు అక్కినేనీ మంజులా షూటింగ్ నిమిత్తం. సాటి మిత్రులతో గుమిగూడాడు ఆ యువకుడు. ఫాన్స్ అనుకున్నాడు అక్కినేని. వెనకసీట్లో కూర్చున్న మంజుల్ని చూడాలన్నారు గుంపు. ముందుసీట్లో కూర్చున్న అక్కినేని మంజుల్ని మందలించారు "గ్లాసులు మూసుకుని కూర్చుంటావు దేనికి? తెరిచి వాళ్ళకి కనిపించు" అని. మంజుల గ్లాసు తెరిచింది. అంతే! ఆ యువకుడు జాకెట్టు పట్టేసుకున్నాడు గట్టిగా. ఒదలడు. ఆమె లబో దిబో మంటోంది. అక్కినేని ముందు సీట్లోంచి గబగబా దిగి విడిపించబోయాడు. ఆ యువకుడు పట్టు వదల్లేదు. అక్కినేని పాపం అయోమయ స్థితిలో పడిపోయి రెండు కొట్టాడు అతగాణ్ణి. అప్పటికీ విడిచిపెట్టలేదు. మొత్తం మీద చిరగవలసింది చిరిగిపోయింది. ఆ తర్వాత ఏం జరిగితే మాత్రం ఏముంది? ఆ యువకుడు గెలిచాడు! మిత్ర బృందం మెచ్చుకుంది. ఇదీకథ—ఆంధ్రా అంతా చెప్పుకున్నారు. మద్రాసుకు అప్పుడే చేరింది వార్త. సాటి ఆర్టిస్టులు కూడా బౌసని ఒప్పేసుకున్నారు కొందరు!

అక్కినేని నటజీవితంలో గత ఆరు మాసాల్లో యిది రెండో అవమానం. మొదటిది మహాత్మణ్ణి నల్లపిల్ల సుశీల (డబ్బింగ్ థియేటర్లో అక్కినేని వుండగా) కొట్టడం. రోజులు మారాయి. పరిస్థితులూ సంస్కారాలూ అన్నీ మారాయి. మారిన, మారుతున్న పరిస్థితులతో మనుషులతో ఏడ్జస్టు కాగలను అనుకోవడం అక్కినేని భ్రమ. ఆ తరం వేరు— యీ తరం వేరు. అక్కినేని ముందు సీట్లో కూర్చుండగా అంత పని చెయ్యగలడా ఆ యువకుడు కాల మహిమ కాకపోతే!!

ఏమిటీ ఫెయిల్యూర్స్!

చక్రధారిగా అక్కినేని చక్కగా చేశారు. వి. మధుసూదనరావు చక్కని ఉపజ్ఞచూపించారు. కార్బన్ కాపీ తుకారాం లాగ యిది కార్బన్ కాపీ చక్రధారి కాదు. చిత్రం ఖచ్చితంగా 100 రోజులు పోతుందనుకున్నారు మద్రాసులో చూసినవాళ్ళందరూ. ఇప్పుడీ చిత్రం ఆంధ్రాలో యేవరేజ్ కూడా కాదు. అంటే కృష్ణవేణికి కనీసం పది పన్నెండు లక్షలు పోతుంది! అక్కినేని బాగా చేసినా దురదృష్టం ఎక్కడో వుంది. వాణిశ్రీ జయప్రదల ఏడుపులు జనానికి నచ్చలేదు. తలనొప్పి అన్నారు. "ఒళ్ళు తిమ్మిరా? పసి కుర్రాణ్ణి తొక్కిపారేస్తాడా?" అన్నారు! పాండురంగడా—గాడిది గుడ్డా అని కూడా అన్నారు ఆ సీను చూసి! మద్రాసు ప్రేక్షకుల్లో సంస్కారంవుందో ఆంధ్ర ప్రేక్షకుల్లో సంస్కారంవుందో అర్థంకావడంలేదు అస్మదీయులకు! "వయస్సుతో బాటు భావాలు కూడా మారి యీ చిత్రంలో నటించడానికి ఒప్పుకున్నాను" అన్నారు ఒకనాడు అక్కినేని ప్రెస్ కాన్ఫరెన్సులో. ఆయనకు వయస్సు పెరిగిందే తప్ప భావాలు సమ కాలీనంగా ఎదగలేదన్నది తేల్చి చెప్పింది చక్రధారి!! మనం యేతర్లకేమి చేస్తామో మనకు భగవంతుడు అదే రాసిపెడతాడు అన్న సూక్తిని పునశ్చరణ చేసుకోవాలి అక్కినేని. కాగడాశర్మను మరోసారి శతృవనుకున్నా బాధలేదు! లేకపోతే యిన్ని పెయిల్యూర్స్ ఏమిటి ఆనాటి దేవదాసు యీనాడు కూడా యింత హిట్ అయ్యాక!!!

మద్రాసుకు జమున గుడ్‌బై

శ్రీమతి జమున యిల్లు కాళీ చేసి మద్రాసుకు గుడ్‌బై కొట్టి హైద్రాబాద్‌కు వెళ్ళిపోయింది. టెలిఫోన్ కూడా మరొకరికి ట్రాన్స్‌ఫర్ చేసేసింది. చిత్రాలు తగ్గడంవల్ల కొంతకాలంగా కలతపడుతూనే వుంది. అక్కడ (హైద్రాబాద్‌లో), ఆయన దగ్గర వున్నట్టూకాదు, యిక్కడ షూటింగు లున్నట్టూ కాదు, యింక దేనికిక్కడ అనేది అప్పుడప్పుడు. రానురాను పెద్దహీరోలకు "ముదురు"దైపోయింది. చిన్న హీరోలకు "పెద్దదై"పోయింది. దేవుడు చేసిన మనుషుల్లో ఒకపాటలో ఒక చిన్నసీనులో నటించింది జమున. ఆ చిత్రంలో వున్న తక్కిన ప్రధాన తారలందర్నీ డామినేట్ చేసింది తన సుందర తనూలావణ్యాలతో. మనుషులంతా ఒక్కటే చిత్రంలో యిప్పుడు వచ్చిన కొత్త తారలందరికన్నా మిన్న అని నిరూపించుకుంది నటనలోనూ గ్లామర్‌లోనూ కూడా. అయితే యేం లాభం? యీ పరిశ్రమ ఎప్పుడెవరి మీద సీతకన్నేస్తుందో చెప్పలేం. కాగా ఆ తరానికి చెందిన జమున యిక ముందు మళ్ళీ మనకు హీరోయిగాన్ కనిపిస్తుందన్న ఆశ లేదు. ప్రతిభనూ పరువుగా ఎదిగిన పరువాల్నీ భరించలేదు తెలుగు పరిశ్రమ!

దేవరే గెలిచాడు

దేవర్ తమిళంలో 'తాయిల్లాదెపిళ్ళై' అనే చిత్రాన్ని తీశాడు. జంతువులచేత అత్యద్భుతంగా నటింప జెయ్యగల ప్రజ్ఞ దేవర్‌కి వుంది. ఆ చిత్రంలో ఎద్దుల పోట్లాటలు చాలా ప్రాముఖ్యతను గడించుకున్నాయి. ఆ చిత్రాన్ని తెలుగులో తీద్దామనుకుని శ్రీ సుసీల్ చౌదరి రైట్స్ తీసుకున్నారు. జగపతీ వారు ఆ ఎద్దునే తీసుకువెళ్ళి తమ బంగారు బొమ్మలులో యించుమించు అలాటి ఫైట్ ఒకటి పెట్టుకున్నారు. "తాయిల్లాదెపిళ్ళై" చిత్రాన్ని శ్రీసుసీల్ చౌదరి తెలుగులోనిర్మిస్తే అంతకంటె ముందుగానే వచ్చేస్తుంది జగపతీవారి చిత్రం. కాగా శ్రీ సుసీల్‌చౌదరి తనకు మార్గం ఏమిటని దేవర్‌ను అడిగారు. దేవర్ తనకాయనిచ్చిన పైకాన్ని తిరిగి యిచ్చేసి 'తాయిల్లాదెపిళ్ళై' చిత్రాన్ని తక్షణం తెలుగులోకి డబ్ చేసి విడుదల చేసేశాడు. కాగా జగపతీ వారి చిత్రంలోని ఎద్దుల పోరాటం పెద్దగా వెరైటీ అవదు. దేవరే గెలిచాడు! జగపతివారు ఆ ఘట్టాన్ని కాపీ కొట్టడానికి ట్రై చేసి వుండకపోతే మనకు 'తల్లిలేనిపిల్ల' ప్రైయిట్ చిత్రంగా వచ్చి వుండేది!!

కొత్త సంగతులు

మాటల్లో మహాభారతం

డి. ఎమ్. కె. లీడర్ల ఉపన్యాసాలు మహా పసందుగా వుంటాయి. మాటల కోసం తడుముకోరువాళ్ళు. కడుపుబ్బ నవ్వు పుట్టిస్తాయి మరీ కొందరి ఉపన్యాసాలు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఒకప్పుడు సినిమా రచయిత కూడా. ఇంక మాటలకేం కొదువ ఆయనకు! సి. సుబ్రహ్మణ్యం యీ మధ్య ఒక సభలో మాట్లాడుతూ జనతా పార్టీని కౌరవులపార్టీగా పేర్కొన్నారు. డి. ఎం. కె నాయకుడు శ్రీ కరుణానిధి జవాబిస్తూ సి. సుబ్రహ్మణ్యానికి భారతం తెలియదన్నారు. కౌరవులు అంటే అధికారంలో వున్న పార్టీయే కావాలి గాని అరణ్యవాసాలూ అజ్ఞాతవాసాలూ చేసి బయటపడ్డ ప్రతిపక్షాలు కాబోవు అన్నారు. జైళ్ళ నుంచి విడుదలైన వాళ్ళూ అన్యాయాలకూ అక్రమాలకూ బలైన వాళ్ళూ కౌరవులు ఎలా అవుతారని ప్రశ్నించారు. జయప్రకాష్ మొరార్జీ జగ్‌జీవన్‌రామ్ చంద్రశేఖర్ తనూ పాండవులమన్నారు. కౌరవుల

దుర్మార్గా...
అన్నారు...
భారతం...
చప్పట్లు...

ఆకు...

అన్నా...
కాంగ్రెస్...
అన్నా డి...
అధికార...
దూడా...
ఆపూ దు...
మీద. అ...
వూరుకో...
లేదు—...
పూసేసి...
అని రా...
పూ్యచరు...

కర్ణ...

కర్ణ...
అయిపో...
బైట...
అరవై...
రావు గా...
మిగులు...
ఆంధ్రాలో...
నష్టం...
దెబ్బ తి...
కున్నారు...
రావచ్చు...
అన్నా...
కృష్ణను...
అనార్క...



పెద్దవాళ్ళకు తెలిసేంతవరకూ తెలిసిపోతుందేమోనని తెలిసిపోయిందని తనకు తెలిసిపోయాక భయం కా... వాళ్ళు మరీ ముందుకొచ్చి "ఆగక్కడ" అన్నారా అ... రామ్ రామ్" అనేస్తుంది ఛటుక్కున! రోజారమణి ... ఎవరికోసం పోతోంది అన్నది "ఆలుమగల...

త్ర సంగతులు

గారు. దేవర్ తనకాయనిచ్చిన పైకాన్ని తిరిగి యిచ్చేసి 'తాయిల్లాదెపిళ్ళ' చిత్రాన్ని తక్షణం తెలుగులోకి డబ్ చేసి విడుదల చేసేశాడు. కాగా జగపతీ వారి చిత్రంలోని ఎద్దుల పోరాటం పెద్దగా వెరైటీ అవదు. దేవరే గెలిచాడు! జగపతివారు ఆ ఘట్టాన్ని కాపీ కొట్టడానికి ట్రై చేసి వుండకపోతే మనకు 'తల్లిలేనిపిల్ల' ప్రైయిట్ చిత్రంగా వచ్చి వుండేది!!

మాటల్లో మహాభారతం

డి. ఎమ్. కె. లీడర్ల ఉపన్యాసాలు మహా పసందుగా వుంటాయి. మాటల కోసం తడుముకోరువాళ్ళు. కడుపుబ్బ నవ్వు పుట్టిస్తాయి మరీ కొందరి ఉపన్యాసాలు. తమిళనాడు మాజీ ముఖ్య మంత్రి ఒకప్పుడు సినిమా రచయిత కూడా. ఇంక మాటలకేం కొదువ ఆయనకు! సి. సుబ్రహ్మణ్యం యీ మధ్య ఒక సభలో మాట్లాడుతూ జనతా పార్టీని కౌరవులపార్టీగా పేర్కొన్నారు. డి. ఎం. కె నాయకుడు శ్రీ కరుణానిధి జవాబిస్తూ సి. సుబ్రహ్మణ్యానికి భారతం తెలియదన్నారు. కౌరవులు అంటే అధికారంలో వున్న పార్టీయే కావాలి గాని అరణ్యవాసాలూ అజ్ఞాతవాసాలూ చేసి బయటపడ్డ ప్రతిపక్షాలు కాబోవు అన్నారు. జైళ్ళ నుంచి విడుదలైన వాళ్ళూ అన్యాయాలకూ అక్రమాలకూ బలైన వాళ్ళూ కౌరవులు ఎలా అవుతారని ప్రశ్నించారు. జయప్రకాషూ మొరార్జీ జగ్‌జీవన్‌రామ్ చంద్రశేఖర్ తనూ పాండవులమన్నారు. కౌరవుల దుర్మార్గాలకి యివి ఆఖరు రోజులు అన్నారు. కరుణానిధి నిర్వచించిన భారతం జనానికి నచ్చింది. విపరీతంగా చప్పట్లు కొట్టారు!

ఆకులు ఆవు తినిపోయింది

అన్నా డి. ఎం. కె. పార్టీ అధికార కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తోందిప్పుడు. అన్నా డి. ఎం. కె. సింబల్ రెండాకులు. అధికార కాంగ్రెస్ సింబల్ ఆవూ దూడా. పక్క పక్కనే రెండాకులూ ఆవూ దూడా సింబల్స్ కొట్టారు గోడల మీద. ఆకతాయి ప్రతి పక్షాల కుర్రాళ్లు వూరుకోవచ్చుగా! ఉహూ! వూరుకో లేదు—రెండాకుల సింబల్ మీద వెల్ల పూసేసి "ఆకుల్ని ఆవు తినిపోయింది" అని రాసేశారు—అన్నా డి. ఎం. కె. ఫ్యూచరు యింతే అన్నట్టుగా!

కర్ణ అరవై చేస్తుంది!


కర్ణ కురుక్షేత్రం చిత్రాల పోరాటం అయిపోయింది. ఫలితాలు ఖచ్చితంగా బైట పడ్డాయి. కర్ణ ఎలా లేదన్నా అరవై లక్షలు కలక్టు చేస్తుంది. రామారావు గారికి పెట్టుబడికి రెండింతలు మిగులుతుంది. కురుక్షేత్రం పడుకుంది. ఆంధ్రాలోనే పది లక్షలు సుమారుగా నష్టం రావచ్చు. రాయలసీమ మరీ దెబ్బ తీసింది. నైజాంకు కృష్ణ తీసుకున్నాడు. పదేళ్ళు పోయాక 'అసలు' రావచ్చు. మొత్తం మీద ఎవరెన్ని అన్నా రామారావు గెలిచారు. బాల కృష్ణను సలీమ్‌గా వేసి తను అక్బరుగా అనార్కలీకి తలపడ్డారు. కొంత మంది ఏం చేసినా రాణిస్తాయి ఎవరెన్ని విమర్శలు విసిరినా!

ప్రేమొకచోట సుఖమొకచోట!

ఓ అబ్బాయి ఓ అమ్మాయి ప్రేమించుకుంటారు. పెద్దవాళ్లు వాళ్ళ పెళ్ళికి మొదట ఒప్పుకోకపోయినా చివరికి 'సరే' అంటారు. ముహూర్తం కూడా నిర్ణయిస్తారు. యీలోగా అబ్బాయి మరో తన స్నేహితుడి పెళ్ళికి వెడతాడు. అక్కడ పెళ్ళి తర్వాత గర్భాదానం జరుగుతుంది. తలుపుకి వున్న కన్నంలోంచి ఆ దంపతుల శృంగారక్రీడల్ని చూసి ఆనందిస్తారు అమ్మలక్కలంతా. అమ్మ లక్కలు వెళ్ళిపోయాక స్నేహితుడి గర్భాదానం ఎంత బాగా జరుగుతోందో చూడాలనుకుని తనుకూడా కన్నంలోకి కన్ను పెడతాడు అబ్బాయి. ఒళ్ళు వేడెక్కుతుంది. కాంక్ష రగులుతుంది. ఆ పక్కనే అదే శృంగారకాండను మరో కన్నంలోంచి తిలకించి పరవశం చెందుతోంది మరో పిల్ల. అంతే! యీ పిల్లా ఆ అబ్బాయీ కాలుమీద కాలేసుకుని నొక్కుకుంటూ నలుపుకుంటూ ఒకటై పోతారు. గదిలో అసలు గర్భదానమూ వరండాలో అదనం గర్భదానమూ జరిగిపోతాయి. కాగా అబ్బాయి ముందుగా ప్రేమించిన పిల్లకి (జయసుధ) అన్యాయం జరిగిపోయింది. అనుకోని గర్భాదానం జరిపించుకున్న పిల్ల (రోజారమణి) నిజానికి జయసుధకు స్నేహితురాలు. తన దగ్గర పడుకున్న కుర్రాడు జయసుధకు కానున్న మొగుడని ఆ తర్వాతగాని తెలియదు రోజారమణికి. జయసుధ అంత జరిగిపోయాక త్యాగం చెయ్యక తప్పదు. పెళ్ళికి ఒప్పిస్తుంది ప్రియుణ్ణి. స్నేహితురాలు ప్రేమించిన ప్రియుడిదగ్గర తను పడుకుని వాళ్ళ ప్రేమల్నీ పెళ్ళినీ భగ్నం చేసినందుకు రోజారమణి చాలా బాధపడిపోతుంది. పెళ్ళి పందిట్లో పెళ్ళికొడుకు పుస్తెకట్టబోతుండగా యింత విషం తిని అంతం చేసుకుంటుంది జీవితాన్ని. తర్వాత యింకే అడ్డమూ లేదు గనుక హీరో హీరోయిన్లు ఒకటై పోతారు కథమీద "శుభం" పారేసి!


ఇదీ శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారు తీసిన ముత్యాలపల్లకి కథ. ఒకపిల్లను ప్రేమించిన కుర్రాడు తాత్కాలికంగా తటస్థపడ్డ కామఘట్టాల్లో మరో పిల్లని అనుభవించడమూ ఆపిల్ల సరాసరి రౌడీలు తరుముకొస్తున్నారంటూ అసలు పిల్ల యింటికి చేరి పెద్ద నాటకం ఆడడమూ, చివరికి "నువ్వేనా?" అంటే "నువ్వా" అనుకోవడమూ కడుపుబ్బ నవ్వు పుట్టిస్తాయి! కళ్ళనీళ్ళు కారవలసిన ఘట్టాలే మరి నిజానికి యివన్నీ!

శ్రీ జగ్గయ్య పండరీబాయిల శృంగార ఘట్టాలూ; పండరీబాయి ఆపసోపాలూ (శృంగారంలో) చెప్పుకో దగ్గ మరికొన్ని కామెడీ ఘట్టాలు! రాజుబాబు చక్కగా నటించి కాస్త రిలీఫ్ యిచ్చాడు చిత్రంలో. రెడ్డిగారి పాటలూ వాటికి కూర్చబడ్డ ట్యూనులూ ఎంతో బాగున్నాయి. కథనం కడు హాస్యాస్పదంగా నడవకపోతే యీ పాటలకు ఎనలేని విలువ సమకూరేది!



ఆవేశం ఎక్కువా ఆలోచన తక్కువా ఆడపిల్లకి. కొంతమందికి మెదడు మరీ సోడా కాయిలో గోళీ అంతకూడా వుండదు. వున్న కాస్త గోళీ తపుక్కున లోపలకు నొక్కేసి దాహం తీర్చేసుకుంటాడు మగవాడు. వాణిశ్రీకి ఏం జరిగిందన్నదీ ఎందుకంత పరధ్యానంలో పడిందన్నదీ పి. ఎ. పి. వారి "ఆలుమగలు" చూస్తే తప్ప చెప్పలేం!

హీరోగా నారాయణరావు రాణించలేదనడం కంటే పాత్ర బాగుండలేదనడం సబబు. హీరో స్నేహితుడుగా చక్రపాణి చక్కగా రాణించాడు. జయసుధ పిర్రలూ వీపూ పదేపదే పార్లు కన్నుల పండువుగా చూపించారు. రోజారమణి ముఖం చూడలేం. ఏదోగా ముదిరిపోయినట్టయిపోయింది ముఖమంతా!



పెద్దవాళ్ళకు తెలిసేంతవరకూ తెలిసిపోతుందేమోనని కాస్త భయపడుతుంది ఆడపిల్ల. తెలిసిపోయిందని తనకు తెలిసిపోయాక భయం కాస్త వెనక్కితప్పుకుంటుంది. పెద్దవాళ్ళు మరీ ముందుకొచ్చి "ఆగక్కడ" అన్నారా అంతే సంగతులు! "నీకూ నీకొంపకీ రామ్ రామ్" అనేస్తుంది చటుక్కున! రోజారమణి వాణిశ్రీని ఎందుకు ధిక్కరిస్తోంది ఎవరికోసం పోతోంది అన్నది "ఆలుమగలు"లో తెలుస్తుంది మనకు!

ఉత్తరాలు

"ఆటకీ ఆటకీ మధ్య ఊదేచ్చే వాళ్ళు చస్తున్నారు"—నవ్వలేక చచ్చామంటే నమ్మండి!

"ఈగ చస్తుంది. దోమ చస్తుంది. మనిషీ చస్తాడు. తేడా ఏమిట్రి?"— యీ మాటలు మీ పట్టుదలనూ ఆత్మ విశ్వాసాన్నీ సూచిస్తున్నాయి. మా మెంటాలిటీ కూడా అదే గనుక మీ మాటలు మాకెంతో నచ్చుతాయి.

కె. హరిప్రసాద్ బాబు—హైదరాబాద్

* *

15-2-77 సంచికలో "ఇంకొల్లు" నాటక సందర్భంగా రోజారమణి ప్రవర్తన గురించి చదివాను. ఆ నాటకానికి ఆమె వస్తుందన్న ఆశతో నేనూ వచ్చాను. నిజానికి ఆమె రాని కారణంగా ఎంత గొడవ జరిగుండేదో అక్కడ! మీ ప్రసంగం మరో రకం మత్తులో ముంచేసింది ప్రేక్షకుల్ని. గొప్పగా మాట్లాడారు తారల ప్రవర్తనను గురించి....కనీసం మిమ్మల్ని అనుకోకుండా చూడగలిగాం....

వి. ఎస్. రామరాజు—చీరాల

* * *

గతసంచికతో దీప చేసిన అఘాయిత్యం గురించి (అందునా ప్రముఖ పత్రిక వారి పట్లి) చదివాను. అంతంత డబ్బు సంపాదిస్తూ కూడా అంతంత దరిద్రమా వాళ్ళకి!!

ఎస్. కె. రావు—విశాఖ

* * *

ఊహిస్తూనే వున్నాము.... ఎన్నికలమీద కాగడా రాజకీయాల వ్రాతల్ని గురించి. ఎన్నికలై పోగానే రాజకీయాలు ఒదిలేస్తామన్నారు....వద్దు.... వద్దు .... కంటిన్యూ చెయ్యండి, స్వార్థరహితమైన విమర్శనలు మీవి. ఆదర్శాలూ సలహాలూ స్వీకరిస్తాం.

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

* * *

ఎంతగా చూసినా వింతగానె వుంది.... కనులెంత మూసినా గిలింతగానెవుంది!.... బాగుంది మీ విమర్శ....దేనికి క్షమాపణ సి. నారాయణరెడ్డిగారికి?....పెద్దరిక మిచ్చానంటారా అది వేరు సంగతి.... గిలిగింత పుట్టాకనూ సిగ్గు తలమునకలైన తర్వాతనూ ఆడది కళ్ళు మూస్తుంది మత్తుమత్తుగా....ఎంతగా చూసినా "వింత"గా వుండదు. కసిపుడుతుంది, కావాలన్న కోరిక దహించేస్తుంది, యదార్థం....శర్మాజీ.... యదార్థం....

ఎన్. రామకృష్ణ—భీమవరం

* * *

అక్కినేనిమీద విమర్శలు మానెయ్యండి ఇంట్రెస్టుకూడా పోయింది....

సంధ్యాకుమారి—విజయవాడ

"శశాంక నరేంద్రగుప్తుడు గుప్త సామ్రాజ్యపు కడపటి చక్రవర్తి..."అంటూ నేటి మన విద్యావిధానంమీద ఎంత చక్కగా విరుచుకు పడ్డారు?....జోహార్లు. గాంధీ నెహ్రూ వగైరా అందరూ జైళ్ళలో ఫస్టు క్లాస్ కంఫర్టుతో....జయప్రకాష్ ఒక్కడే జైలు గోడలు దాటి ఆగస్టు 15 విప్లవ శంఖం పూరించాడా .... నిజంగా నాకు తెలియదు....నమస్కారం....!

ఎస్. ఆర్. స్వామి—రాజమండ్రి

ఎడిటర్స్ మెయిల్

(7 వ పేజీ తరువాయి)

దిద్దినవాళ్ళు. మనదాకా రాలేదనుకోండి యింకా. పోతే సుకన్యమీద నాకు కోపం వచ్చిందీమధ్య. కారణం మీకు చెప్పను. ఆమెకు తెలుసు!

సుకన్య అంటే నాకెంతో యిష్టం. ఇప్పుడెలావున్నాసరే. పెళ్ళిచేసుకుంటా? కాకపోతే నేను చేసుకుంటాను. నా సర్వస్వం అర్పిస్తాను. ఏమంటారు?

తాను దూరడానికి సందులేదు, మెడకో డోలట! మహామహా పద్మవ్యూహాల్ని ఛేదించుకుని పోగలిగిన నేనే దెబ్బతిన్నా నక్కడ! నాకు లేనిది మీకా?— చస్తే ఒప్పుకోను. ఆమెను అలాగే వుండనివ్వండి!!

ఎల్. చంద్రమౌళి—విశాఖ

నిజం చెప్పండి—మీ మంజులకు ఎంత వయస్సు? ఎలా వుంటుంది! ఎంత పుచ్చుకుంటుంది?


నా ఓపిక్కు తగ్గ వయస్సు. కడవంత గుమ్మడికాయ. కసుక్కున నరగ్గలను. ఆమె ఓ కాలు ఓ తక్కెట్లో పారేస్తే రెండోవైపు నేను కూర్చుంటే సరిగ్గా తూగుతుంది ముల్లు. మగాడికి ఆవేశం ఉద్రేకం ఉత్తేజం లేకపోతే వచ్చే ప్రశ్నలివన్నీ. అవన్నీ వున్ననాడు రెండొందల పౌన్లు తూగే ప్రబంధ సుందర్నికూడా, చదివేసిన పత్రికను బీరువామీదికి విసిరేసినట్టు విసిరెయ్యగలం—ఇక "ఎంత పుచ్చుకుంటుంది" అన్నారు. అది మన ఓపిక. క్వార్టర్ తో సరిపెట్టుకుని పోతానంటే మీ ఖర్మ అంటుంది. హాఫ్ చాలు అని వెళ్ళిపోబోతే పగలబడినవ్వుతుంది నువ్వో మగవాడివా అన్నట్టు! ఆమె ఎంతైనా తీసుకోగలదు. అసలు మీరెంతతీసుకోగలరన్నదే ప్రశ్న! కక్కుకుంటే చితగ్గొడుతుంది — అంది పుచ్చుకుని నలిపి నలిపి విసిరి రోడ్డు మీద పారేస్తుంది. జాగ్రత్త!!

నేను ఓ కాలేజ్ గరల్ని ప్రేమించాను. కలుసుకుంటాం. మాట్లాడుకుంటాం. అన్నీ వున్నాయిగాని అసలు విషయం దగ్గరకు వచ్చేప్పటికి ముఖం అదోలా పెట్టుకుని నిర్లక్ష్యంగా వెళ్ళిపోతుంది. ఆమెకు నేను తప్ప మరో స్నేహితుడులేడు. ఏమిటంటారు కారణం!

అదే దురదృష్టం అంటాను నేను. మీదికావచ్చు! ఆమెది కావచ్చు! ఒదిలెయ్యండా స్నేహం!!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

రెండో రౌండు గురించే ఎక్కువగా వర్ణిస్తూ వుంటారు మీరు. ఫస్టు రౌండులో మీరు వీక్ అని నా అభిప్రాయం. ఏమంటారు?



ఏకాంత ప్రాంతాలకూ నిండుగా ప్రవహించే కాలవగట్లకూ పక్కనేం జరుగుతోందో ఆ పక్కనున్న వాడికికూడా తెలియనంత చక్కటి చిక్కని గుబుర్లకూ ప్రశిద్ధి కోనసీమ. పచ్చిగడ్డి జనపచేలూ అదోరకం తిమ్మిరి సృష్టిస్తాయి కాంక్షఉడిగిన వయస్సు మళ్ళిన వాళ్ళకికూడా. యూత్ లోవున్న జయప్రద యింట్లో కూర్చోలేక బయట కొచ్చిందంటే ఆశ్చర్యం దేనికి? ఎన్నెన్ని అనుభవాల తర్వాతనో జరుగుతాయి కొన్ని కొన్ని పెళ్ళిళ్ళు! డి.వి.యస్. వారి "జీవితనౌక"లో చూడగలరు ప్రేక్షకులు యీ దృశ్యాన్ని!

విపరీతమైన కోరికా ఉద్రేకం వుంటాయి ఫస్టు రౌండ్ లో. విజృంభించిన అగ్ని పర్వతంలా సెగలు కక్కుతుంది దేహం. విరుచుకుపడిపోతుంది లావా. అది వీక్ పాయింటు కాదు. యదార్థానికి ప్లస్ పాయింట్! సరైన యూత్ కీ రక్త పుష్టికీ నిదర్శనం. ఉద్రేకం చల్లబడ్డాక రెండో రౌండు సజావుగా చక్కగా నిలబడుతుందెంతసేపైనా. దానికో రెండు రౌండ్లు "అది" జతపడితే యింపాలాకార్లో బెంగుళూరు చేరడానికి ఎంత టైమ్ పడుతుందో అంత టైమ్ తీసుకోవచ్చు! "పునస్సంధానం" అన్న మాటా అందులోని అర్థమూ ఎప్పుడూ ఆలోచించలేదా మీరు? రెండో రౌండు అన్న మాటకు తెలుగు శబ్దమది నా చిట్టితండ్రీ?

ఎన్నో అనుభవాలు గడించిన, తనకంటె వయస్సులోపెద్దదైన ఆడదానితో పచ్చి పడుచుకుర్రాడు తలబడితే ఎలా వుంటుంది?

భేషుగ్గా వుంటుంది. కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునే వాడికెప్పుడూ పాత కారే ప్రశస్తం. బెట్టు చెయ్యదు. బిగింపులుండవు!!

టి. సుధీర్—తాడేపల్లిగూడెం

ముఖం చూడకుండా ఎత్తులకేసి చూసేస్తున్నాను. ఈబలహీనతకు కారణం?

ఇది అమోనియా యుగం. శరీరానికి అర్జంటు ఎక్కువ, ఎదురుగా ఆడది కనబడితే కళ్ళకి ఆర్డరిచ్చేస్తోంది— ముఖమూ మనస్సూ అక్కర్లేదు అసలైనవి ఎక్కడున్నాయో ఎలా వున్నాయో వెతికి పారెయ్యమని!!

మీ మంజులకు మీమీద కోపం వచ్చిందనుకోండి. "నన్ను ముట్టుకుంటే పాండు రంగడి మీద ఒట్టు" అందనుకోండి. అప్పుడేంచేస్తారు మీరు?

వెడల్పయిన నీడలో కూర్చుని పాండు రంగడు పెద్ద కన్నుతో కన్ను గీటుతున్నాడు రా రమ్మని, ముందాదుడుకు రంగణ్ణి నాలుగు ఉతికి బుద్ధి చెప్పనియ్యి అంటూ ఒడిలోకి విరగబడిపోతాను ఒక్క వేటుకి తెగిపడ్డ అరటి మానులా ఎక్కడెక్కడో ఏదేదో వెతికి పారేస్తూ! మాట్లాడ్డానికి సందిస్తే గదా మరో మాట!!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

మీరేమైనా అనుకోండి. రాజాలో అపర్ణను చూసినప్పట్నుంచీ నా మనస్సు మనస్సులో వుండడం లేదు. ఆరుసార్లు చూశాను ఆ సినిమా. ఆరుసార్లూ తిన్నగా యింటికి పోలేదు. ఒక్కొక్కసారి యాభైయ్యేసి పోయింది. మనస్సు మళ్ళీ అపర్ణమీదకే పోతోంది. ఆస్తిపాస్తులున్నాయి నాకు. నన్ను చేసుకుంటుందేమో అడుగుతారా?

అడగను. ఇప్పుడప్పుడే పెళ్ళీ గిళ్ళీ వద్దని మొన్ననే చెప్పేశాను మా యింటికిపిల్చి బలంగా వరదగోదార్లా పొంగిపోతున్న సౌష్టవాల్ని కళ్ళతో తడిమి తడిమి. తనకీ యిప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదండి మా పసికుర్రాడి మగతనంలోకి మరోసారీ మరోసారీ మురిపెంగా ముఖంపెట్టి! నిజం చెబుతున్నాను విరగ్గాసిన గున్న మావిలా వుంది బరువు భారాలతో ఒరిగిపోతూ!

చందు—తణుకు

బెట్టు లేనిదే భామకు సొంపులేదు. ఏమంటారు?

బెట్టు వుండగానే చాలదు. కాస్తంత బిగువూ అంతో యింతో బిగింపూ కూడా వుండాలికొంత!

వయస్సొచ్చినా పరువాలు పొంగని పిల్లకు ఏ టానిక్ యిస్తే పరువాలు పెరుగుతాయి?

చింతచెట్టు దులిపినట్టు రోజుకి మూడు సార్లు షేక్ చేసి పారేస్తూ వుండాలి. అలసట తర్వాత అన్నానికి ముందు ఓ గ్లాసు బీరిచ్చి మరోసారి షేక్ చెయ్యాలి. ఎక్కడెక్కడో చల్లారి పోయి గడ్డ కట్టుకుపోయిన రక్తం గప్పు గప్పున పొంగడం ప్రారంభమై మూణ్ణెల్లలో పెంచుకుంటుంది ముచ్చటైన పరువాల్ని!

కాంషస్ కూ సబ్ కాంషస్ కూ తేడాఏమిటి?

కాంషస్ జాగ్రత్త అని చెబుతూ వుంటుంది. సబ్ కాంషస్ జాగ్రత్తపడడం నీబాధ్యత, పని జరగడం నాకోరిక-ఏది ఏమైనా చేసుకో, నాక్కావలసింది నాకు జరగాలి అంటుంది!

అనన్య ప్రచారం గల పత్రిక, అనన్య ప్రచారం గల పడతి, ఏది ఎక్కువ సంపాదిస్తుంది? రెండింటికీ తేడా?

సంపాదనన్నది రేటుమీద ఆధారపడి వుంటుంది. ఇరవై పెద్దపెద్ద పేజీలు వేసేసి అరవై పైసలే వెల అన్న పత్రికకూ, ఓసారికి అయిదు అంటూ పదిసార్లు పోయే పడతికీ లాభాలుండవు అంతగా. ఆయాసంతప్పితే. ఇక తేడా అంటారా--వచ్చినంతవరకే దక్కుడు పడతికి. రావలసింది రాకపోతే పడుకుంటుంది పత్రిక!

అల్తాఫ్—హైద్రాబాద్

ప్రేమించడానికీ కామించడానికీ ఆరాధించడానికీ తేడా ఏమిటి?

ప్రేమలు సహజంగా తలనొప్పులకు కారణం. ఆరాధన ఓపిక లేనప్పుడు పుట్టే ఒకరకం బలహీనత. కామం కావలసిన దాన్ని సాధించి పెడుతుంది. పట్టుదలను సృష్టిస్తుంది. తీరినతర్వాత ఒళ్ళంతా తేలిగ్గా వుంటుంది! మూడింటిలోనూ యిదే సుఖం ప్రాణానికి!

పి. కె. హరినాథ్—నిర్మల్

కత్తికి రెండువైపులా పదును అంటూ వుంటారు. ఆడదానికి పదును ఎక్కడుంటుంది?

నాలికలో. ఎంత వాణ్ణయినా కోసి పారెయ్యగలదు ఆడదన్నది దాన్ని సవ్యంగా సూటిగా ప్రయోగిస్తే!

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

అర్థంలేని దెబ్బలు మంచివి కావు ఎదురు దెబ్బలు కొడుతున్నప్పుడు!

కె. ఎస్. రావు—రాజోలు


ముత్యాలపల్లకిలో రోజారమణిని చూశారా? మరీ అలా అయిపోయిందేమిటి రూపం? స్నానం చేస్తుండగా ముఖం చూశారా? వుళ్ళు పడిపోయినన్ని పొక్కులు! అందమైన ముఖాల్ని చూడ్డానికి సినిమాకి పోదామనుకుంటే అక్కడ మరీ అధ్వాన్నంగా వుంటున్నాయి ముఖాలు! ఎందుకలా అయిపోయింది రోజారమణి?

ఆమె చక్కని నటి. వయస్సుకిమించిన అనుభవాల్ని గడించింది సెక్స్‌కి సంబంధించిన ఎక్స్‌ప్రెషన్స్‌లో. కాలి వేళ్ళ మీద కాలేసి నొక్కితే చూశారు గదూ ఎలా విజృంభించిందో కోడెనాగులా సెగలూ పొగలూ కక్కుతూ! రూపం గాని ముఖంగాని ఎలా వున్నా బాధలేదు ఆ తీగలు సాగ్గల కోరికున్న చోట! మీ కెవత్తయినా అందగత్తెగాని ముఖంబాగున్నది గాని దొరికితే యీ ఎక్స్‌ప్రెషన్స్ జోడించి సాధించుకోండి సుఖం. ఎక్స్‌ప్రెషన్ వున్నచోట సెక్సుండదు. సెక్సున్నచోట ముఖం వుండదు. అన్నీ వున్నచోట మనకు చోటుండదు. ఆర్రితేరిన వాళ్ళని అరవై చెరువుల నీళ్ళు త్రాగిస్తోందిప్పుడామె!!

ముత్యాలపల్లకిలో హీరో హీరోయిన్లు ప్రేమించుకుంటున్నప్పుడు అపర శాంతారాంలా హిందుస్తానీ సంగీతం వినిపించే వారు నిర్మాతలు. నవ్వుకోలేక చచ్చాం. అలాగే హీరో హీరోయిన్లు ప్రేమలు ఫలించక ఏడుస్తున్నప్పుడు కూడా అలాంటి మ్యూజిక్‌యేదైనా వేసేసివుంటే బాగుండుగదా—మాటలు వినే ఖర్మ తప్పేది?

సంతోష సందర్భాల్లో హిందూస్తానీ సంగీతం కమ్మగా వుంటుంది. పాత్రలు రాణించకా సంఘటనలునచ్చకా పాత్రధారుల అసమర్థతవల్లా కంపు కొట్టిందక్కడ. పోతే ఏడుపు ఘట్టాల్లో సంగీతం కంటె మాటలే మెరుగు. అందునా తెలుగు మాటలకు మించిన భాషలేదు అలాటి సందర్భాల్లో!!

మగవాడు ఆడదాని రూపం చూసీ ముఖం చూసీ గుణం చూసీ మనస్సు చూసీ ఎన్నో చూసి ప్రేమిస్తాడు ఆడదాన్ని. ముత్యాల పల్లకి హీరో జయసుధవెనకబడి ఆ పిర్రల్నీ వీపునీ పిర్రల్నీ వీపునీ పదే పదే పదే పదే పెద్ద పెద్ద షాట్సులో చూసి ప్రేమించేస్తాడు! అతడు ప్రేమించింది కెమెరాలో పదే పదే కనిపించిన బలంగా ఎదిగిన పిర్రల్నా లేక మనిషినా?



వయస్సు పురివిప్పిన నెమలిలాటిది. కాంక్షలూ కోరికలూ రగిలినప్పుడు ముఖాలు కలకల్లాడతాయి, వూహలు విను వీధుల్లో విహరిస్తాయి. కట్టుకున్న కమ్మని హర్మ్యాలు కాలం కలిసొచ్చి సమకూడితే సరే సరి—పేకమేడలై కూలిపోతేనే వస్తుంది చిక్కు. జయసుధ అందాల ముఖారవిందంలోని ఆయినవాడెవరన్నదీ ఎంతవరకూ సాధించుకోగలదన్నదీ డి. వి. ఎస్. వారి "జీవితనౌక" లో తెలుస్తుంది మనకు!

కొంత మంది పిరుదుల్నీ చత్రాన్నీ ముందుగాప్రేమించి తర్వాతనే తక్కిన అవయవాల్ని ప్రేమిస్తారు. ముత్యాల పల్లకి హీరో కూడా ఆ బాపతే. కింద నుంచి పైకి ప్రేమించడం కొందరికి తెలుసు. పై నుంచి క్రిందికి ప్రేమించడం కొందరికి సహజం!

ముత్యాలపల్లకిలో జయసుధను ప్రేమించిన హీరో ఆమె స్నేహితురాలైన రోజా రమణిని రేప్ చేస్తాడు. ఆ తర్వాత రేప్ చేసింది యిక్కడ కాదు అక్కడ అంటూ ఫ్లాష్‌బేక్‌లో ఓ పెళ్ళిసీను చూపిస్తాడు. నిజానికీ రోజారమణి రేప్ ఎక్కడ జరిగినట్టు?

ఆ తర్వాత అదే హీరో అదే చిత్రంలో అసలా రేప్ నేను చెయ్యలేదు, ఫలానా హోటల్లో ఫలానావాడు చేసేసి నా మీదకు తోసేశాడు అని చెప్పివుంటే దానికీ ఒప్పుకోవలసిందే మనం! ఆఫ్టారిల్! మనం ప్రేక్షకులం—మనకేంతెలుసు—ఎవరేది చెబితేఅది నమ్మెయ్యాలని చచ్చినట్టు చక్కారావడం తప్ప! నిజానికి ఆ రేప్ అతగాడు చెయ్యకుండా ఆ నేరం మాత్రం తన మీద పడ్డట్టు మన్ని కన్విన్స్ చెయ్యగలిగి వుంటే బాగుండేది కథ!

ఓ పిల్లను ప్రేమిస్తూ యింకో పిల్లను రేప్ చెయ్యగలరా మీరు శర్మాజీ!

ప్రేమించిన పిల్ల పిర్రలు తొందరగా అందుబాటులోకి రానప్పుడూ ఆతృతను అరికట్టుకో లేనప్పుడూ అదో దగ్గర దారి నిజానికి మనశ్శాంతికి. "నేటికీ నారి చాలును" అనుకోవడంలో తప్పేముంటుంది రేపు అంతంత ఎత్తులు మన కోసం ఎదురు చూస్తాయనుకున్నప్పుడు!!

సి. వి. చలపతిరావు—గుడివాడ

ఒకప్పుడు కాగడాలో మేటరు యింతకంటె బాగుండేది. అప్పుడు మా వూళ్ళో 75 కాపీలే అమ్మేవి. ఇప్పుడు మేటరులో ఘాటు తగ్గింది. 200 కాపీలు అమ్ముడు పోతున్నాయి. ఏమిటీ తేడా? ఏమిటీ విచిత్రం?

అప్పటికీ యిప్పటికీ తేడా మీలో ఓపిక తగ్గుండాలి. లేదా ఎక్కడైనా పోగొట్టుకుంటూవుండాలి. నా మేటరు ఎప్పుడూ ఒకలాగే వుంటోంది—రాగా పోగా యీ పొలిటికల్ సీజన్లో కొంచెం 'అ మసాలా' తగ్గించాను. అంతే! అర్థం చేసుకోగలరు!

ఎడిటర్ గానే గాక పబ్లిషర్‌గా కూడా వున్నప్పటి మీకూ కేవలం ఎడిటర్‌గానే నిలబడ్డ యిప్పటి మీకూ తేడా తెలుసుకోవచ్చునా?

కష్టపడి నూటయాభై సంపాదించి ముప్పయ్ అయిదు పెట్టి మందుకొని, అయిదు రూపాయలకు సాదరుకొని, అయిదు రూపాయల సిగరెట్లు కొనుక్కొని,వంద సుబ్బలక్ష్మికిచ్చి, కష్టాన్ని మరిచిపోయి సుఖపడి వచ్చే వాణ్ణి పూర్వం నిన్న "రాత్రి నూటయాభై" పోయిందనుకుంటూ!ఇప్పుడా "సంపాదించవలసిన" ఖర్మలేదు. కాపీ పారేస్తే చాలు సాయంత్రానికి మా పార్ట్నర్ చేతికిస్తాడు నేనడిగిందీ నాకు రావలసిందీ. కష్టపడకుండా సుఖపడ్డంలో వుండే సుఖమే సుఖం. రాత్రికి మూడు పంటలు పండుతాయి మెరక్కి నీరెక్కినట్టు!!

ఎస్. రామకృష్ణ—భీమవరం

గర్భాదానం గదిలోకి పెళ్ళి కూతురు చీర కట్టుకుని వస్తే యిష్టమా మీకు? లంగా ఓణీలు వేసుకుని వస్తే యిష్టమా?

వెడల్పులూ బరువులూ ఎత్తులూ పల్లాలూ కులికేవయస్సులో వున్నదైతే చీరకట్టుకునివచ్చినా వెంటనే విప్పించేసి లంగా ఓణీలు వేయించేస్తాను బరువుల్ని బ్లౌజులో మరింత బలంగా బిగించుకుని రమ్మని. మరీ ముప్పయ్యేళ్ళు దాటిన పెళ్ళికూతురైతే చీరే బెటర్—లంగా దండగ. వయస్సుకీ ఒంటికీ తగిన డ్రెస్ అవసరం ఆడపిల్లకి. ప్రతిచూపూ ఓ గర్భాదానంగా కనిపిస్తుందప్పుడు!!

చెడిపోయిన ఆడదానికి మనస్సనేది వుండదనీ రాక్షసత్వం గూడు కట్టుకుంటుందనీ వ్యాఖ్యానిస్తాడు నా మిత్రుడు. మీరేమంటారు?

అది నిజమే. ఆడది చెడుచేసి చెడిపోదు. వాడుకుని వదిలేసి చెడిపోయిందన్నవాళ్ళని వందమందిని చూసి చెడిపోతుంది మానసికంగా. అప్పుడామె కంటికి ప్రతివాడూ ఒక క్షుద్రుడుగానే కనిపిస్తాడు. కేవలం తన శరీరం కోసం వచ్చినవాడు గానే కనిపిస్తాడు. అతగాడికి కావలసింది యిచ్చి పంపేసి తనకు కావలసింది తీసేసుకుంటుంది ముందుగానే. నేను నిన్ను తారను చేస్తానని నిజంగా పవిత్రమైన మనస్సుతో చెప్పినా నమ్మదు. కాని అంత చెడిపోయిన దానిక్కూడా మనసుంటుంది జీవితంలో, ఒక్కడైనా ఎక్కడైనా ఒక్కడు మంచివాడన్నవాడూ మనసున్నవాడూ తగిలినప్పుడు. చచ్చేంతవరకూ మరచిపోదా మనిషిని! ఆడదెప్పుడూ 'చెడి'పోదు మగవాడి 'బుద్ధి' మంచిదైతే!

ఇంట్లో ఎవరూలేరు. నేనూ ఓ పిల్లా మాత్రమే మిగిలాం. ఆమెకు నా మీద యిష్టం వుందో లేదో తెలియదు గదా? ఎలా చెయ్యి వేసేది? ఎలా నాకోరిక చెప్పేది?

ఇదే సందేహం వచ్చింది ఓ రోజున నాకు కూడా. లైట్లు డిమ్ముగా వెలుగుతున్నాయి. వీధి తలుపు జార్లేశాను. చూసి వూరుకుంది. ఘడియ వేశాను. ఎందుకని అడగలేదు. గదిలోకి దగ్గరగా వచ్చి కూర్చున్నాను. చూసి చూడనట్టు పుస్తకంలోపడిపోయింది. లేచి రేడియో పెట్టమన్నాను. లేచి రేడియో పెడు

ఎడిటర్సు మెయిల్

తోంది. మీటరు దొరకడంలేదు. నేను వెళ్ళి సరైన మీటరు పెడుతూ వెనక నుంచి మెల్లగాతగిలాను. వూరుకుంది. గట్టిగా తగిలాను. వూరుకుంది. చేతులు ముందుకు సాగాయి.కొంచెం కదిలింది. చేతులు గట్టిగా కదిలాయి. వూరుకుంది. అంతే నేనికైనా ధైర్యేసాహసేలక్ష్మీః అన్న సాహసం కావాలి!!

ఎం రాజేంద్రకుమార్—విజయవాడ

జడ్జీ రి కోడలు స్వర్గానికి నిచ్చెనలు సినిమాలు చూశారా? కృష్ణ కన్నా శోభన్ బాబుకన్నా రామకృష్ణ ఎన్నోరెట్లు బెటర్!

అస్థానికి ఎదిగాడుఆచిత్రాల్లో. అంతే తప్ప బెటరూ గిటరూ అని అప్పుడే పాడు చెయ్యకండి మళ్ళీ!

సత్యప్రసాద్ —రాజమండ్రి

జమునకు చిన్నప్పుడు ముక్కు వుండేది కాదట!

ముక్కుసంగతి నాకు తెలియదు!

70 యం. యం. తారలు సూర్యకళ బాల సరస్వతి ఏమై పోయినట్లు?

ఇప్పుడవి గాలిపోయిన బెలూన్లు. ఆస్థానాన్ని అపర్ణ గిరిజారాణి ఆక్రమించుకున్నారిప్పుడు. పెరుగుట విరుగుట కొరకే అని ఓ సామెత లేదూ, అలాగే చక్కటి ఒళ్ళుండడం కూడా తొందరగా హరించుకు పోవడానికే!

ముఖ చిత్రాలుగా ఎప్పుడూ సినిమాతారలేనా? అప్పుడప్పుడు కాలేజీ పాపల్ని కూడా వేస్తూవుండకూడదు?

వాళ్ళు ఒప్పుకోవాలేగాని వెయ్యడానికి మనకేమిటభ్యంతరం! వేయించుకునే వాళ్ళుంటే కాగడా శర్మ సుస్వాగతం పలుకుతాడు!

శర్మాజీ! మీరెప్పుడైనా గోడకుర్చీ వేశారా?


గోడకి మరొకళ్ళని దాపెట్టి నేను గోడకుర్చీలాటి గుంజీలు తీసిన ఘట్టాలెన్నో గుర్తున్నాయి!

శర్మాజీ! కృష్ణగారి అడ్రస్ కావాలి. చెప్పకపోతే ఆ పాండు రంగడిమీద ఒట్టు?

పాండురంగడు యిప్పుడు ఎల్. కె. అద్వానీమీద ఆవేశించి వున్నాడు. చిందులు తొక్కుతున్నాడు కాంగ్రెస్ కుళ్ళంతా కాళ్ళకింద పారేసుకుని! ఎలక్షన్ రిజల్ట్సు తేలితే తప్ప మన ఒట్లు పనిచెయ్యవతగాడి మీద!

పెద్దిరెడ్డి గణేశ్ బాబు—హైదరాబాద్

మా పక్క వీధిలో ఓ పదహారేళ్ళ అమ్మాయివుంది. నేను కనిపించినప్పుడల్లా కళ్ళల్లో కళ్ళుపెట్టి చూస్తుంది. అదోలా ఆహ్వానమన్నట్టు నవ్వుతుంది. ఓ రోజున



బట్టలు చెక్కుచెదర్లేదు, కనీసం పైనున్న దండకూడా పిసరంత కదల్లేదు. ఒరిజనల్స్ కానప్పుడొచ్చే యిబ్బందులు యిలాగే వుంటాయి. అందుకే అసలు వాటిని ఒదిలేసి ఎక్కడెక్కడో ఎటో ఎటో చూస్తూ 'యింతేచాలు' అన్నట్టుగా తృప్తిపడి పోతున్నాడు హీరో! పి. ఎ. పి. వారి 'ఆలుమగలు'లో చూడచ్చు పడుకున్న తర్వాత కూడా పిసరంతైనా నలగని యీ రోజారమణిని! అక్కినేని వాణిశ్రీలు నాయకనాయకీమణులుగా నటించిన చిత్రమిది!

ధైర్యంచేసి "సినిమాకొస్తావా?" అని అడిగేశాను, "పిచ్చిపిచ్చిగా వుందా" అని కోపంగా చూస్తూ తలుపు వేసేసుకుంది. మళ్ళీ ఆ వీధిలోంచి వెడుతుంటే మళ్ళీ కళ్ళల్లో కళ్ళుపెట్టి అలాగే చూస్తూ అలాగే నవ్వుతోంది. ఏమిటీ విచిత్రం?

విచిత్రం ఆపిల్లలో లేదు. మీలోవుంది. ఇంట్లో ఎవరైనా వుంటే వీధిగుమ్మంలోనిలబడి మీలాటి వాళ్ళకేసి చూడడమూ నవ్వడమూ సంభవంకాదు. సమయం పసిగట్టి చర్రున మెట్లెక్కి దాహంగా వుంది కాసిని మంచినీళ్ళిస్తారూ అని అడగాల్సింది పోయి "సినిమాకొస్తావా?" ఏమిటి — నా ముఖం! మంచినీళ్ళడిగితే యివ్వనన్దుగా? ఇచ్చినప్పుడు మీవేళ్ళూరుకోవుగా! మరీ బొత్తిగా యిన్నిన్ని పాఠాలు చెప్పించుకోకూడదు!!

సి. సుబ్బణాచారి—రాజమండ్రి

రాబోవు రామ పట్టాభిషేకంలో రామారావుగారి ప్రక్కన మీ గంధ గజేంద్ర సుందరి మంజులను జానకిగా వేస్తే ఎలా వుంటుంది?

మీ దృష్టంతా పై కొత్తలమీద క్రింది కొత్తలమీదే కూర్చుంటుంది కుర్చీ వేసుకుని. కథ అన్నది ఏం జరుగుతోందో మీకు ఒంటబట్టదు గనుక రీలురీలుకీ "జరిగిన కథ" అంటూ కామెంట్రీ చెప్పాలి రామారావుగారు!!

ఎల్. చంద్రమౌళి—విశాఖ

ఈ ఎన్నికల్లో జయప్రకాష్ పాత్రపై మీ అభిప్రాయం?

కుక్కగొడుగుల్లాటి సవాలక్ష పార్టీల్ని ఒక్కటిగాచేసి అధికార పక్షానికి ఎదురు నిలబెట్టాడు. సంభ్రమాశ్చర్యాలతో గుక్క తిప్పుకోలేక తికమకపడిపోతోంది గాంధీ. అధికార పక్షానికొక ప్రత్యర్థి పార్టీని సృష్టించిన చరిత్ర కారుడు జయప్రకాష్!!

కాంగ్రెస్‌లోంచి జగ్‌జీవన్‌రామ్ నిష్క్రమణపై మీ అభిప్రాయం?

సచ్చరిత్రుడని చస్తే చెప్పలేను. డెమోక్రసీ నిలబడాలంటే యిలాటి వ్యక్తుల గత చరిత్రల్ని కొంతకాలం గాలికి ఒదిలెయ్యాలి మనం. ఆ తర్వాత ఆలోచించవచ్చు వీళ్ళ సంగతి!

విశాఖపట్నానికి వచ్చే కాగడా కాపీలమీద యితర పత్రికల స్టాంపువేసి కాగడా డిగ్నిటీని దెబ్బతీస్తున్నారు మీ ఏజంటు. మీ అభిప్రాయం?

మీ ప్రశ్న చదివాక తప్పకుండా మానేస్తారని ఆశిద్దాం. కాదంటే, అంతగా స్టాంపులు కొట్టుకునే సరదా తీరకపోతే, కష్టపడి యీ ఎన్నికల్లో తర్వాత ప్రెసిడెంటుని చేసేస్తామని ప్రోమిస్ చేసెయ్యండి!

అక్కినేనికి ఆంధ్రా యూనివర్సిటీ కళాప్రపూర్ణ బిరుదిచ్చింది. మీకు మా పాఠకులం శృంగార ప్రపూర్ణ బిరుదునివ్వదల్చాం. అంగీకరిస్తారా?

బిరుదు బిరుదుకీ కొంతకొంత పాడౌతూ వచ్చాడాయన. ఈ బిరుదు ఆయన్ని యింట్లోనే కూర్చోపెట్టెయ్యకూడదని ఆశిద్దాం. మందు కొట్టచ్చు మదవతులతో పోవచ్చు. మంచి మంచి ఉప్మా పెసరట్టు దొరికితే తినవచ్చు. ముమ్మరంగా పనిపాటలు చూసుకోవచ్చు. అంతేగాని బుర్రున్నవాడెవడూ బిరుదులకు తలబడడు. అహాన్ని పెంచి "అసలు సరుకు"ను దెబ్బతీస్తాయవి. నాకొద్దు!!

సావాసగాళ్ళులో జయచిత్ర ఒంపుసొంపుల మీద మీ అభిప్రాయం?

పాపికొండల్లో గోదార్లా పరుగెత్తింది నరాల్లో రక్తం పరికిణీ ఓణీల్లో కులికే ఒంపుసొంపుల చుట్టుకొత్తలు కాస్త కాస్తగా పైకెగిరి పొంగుతుంటే!

వళ్ళి—నెల్లూరు

నాకో స్నేహితురాలు వుంది. కృష్ణగారంటే పడిచస్తుంది. జీవితంలో ఆయన్ని కలవాలని కోరిక. ఆమెకోరిక తీరుతుందా?

శ్రీరామచంద్రుడు ఏకపత్నీవ్రతుడు. కృష్ణ యీజన్మకి కేవలం ద్విపత్నీవ్రతుడు మాత్రమేనని నా ప్రగాఢ విశ్వాసం. కాగా యీ జన్మకాకోరిక తీరదు. శ్రీరాముడు చంద్రసేనకు అవకాశంయిచ్చినట్టు వచ్చే జన్మకి ఆకోరిక తీరేలా యత్నిస్తాను అసలంటూ ఎలా వుంటుందో ముందుగా నేను టేస్టుచేసి ముందీ పూజార్ని కనికరించమనండి దేవుడి సంగతి తర్వాత చూద్దాం! మీ జవాబు చేరేవరకూ నాకు నిద్రపట్టదు. అది గమనించండి మరి!!

సైడ్ లైట్స్

ఎమర్జన్సీకి ముందు


ఇందిరా గాంధీ నియంతృత్వ పోకడలమూ పదవీ వ్యామోహ దృక్పధాన్నీ ఎదిరించడానికి గాను బయటకు రావలసిందిగా ఆనాడు (ఎమర్జన్సీకి ముందు) శ్రీ జయప్రకాష్ జగ్‌జీవన్‌రామ్ ఛావన్‌లకు యిచ్చిన పిలుపు అప్పటికి ఫలించలేదు. కాని లోలోపల జయప్రకాష్ పిలుపు పని చేసింది. ఎమర్జన్సీ డిక్లేర్ చెయ్యడానికి ముందు జగ్‌జీవన్‌రామ్ చంద్రశేఖర్ కృష్ణకాంత్ వగైరాలు రాజీనామా యివ్వవలసిందిగా గాంధిని హెచ్చరించారు. ఆమె రాజీనామాచేస్తుందనీ హైకోర్టు జడ్జిమెంటుకు గౌరవం యిస్తుందనీ తాత్కాలిక ప్రధానిగా జగ్‌జీవన్‌రామ్‌ను పిలుపవచ్చుననీ అనుకున్నారు పలువురు పరిశీలకులు. కాని అలా జరగలేదు. గోఖలే సిద్ధార్థశంకర్‌రాయ్ సంజయ్‌ల సలహా సహకారాలతో ఎవరూ వూహించని విధంగా ఎమర్జన్సీ డిక్లేర్ చేసింది. దిగ్భ్రాంతి చెందారు పెద్ద పెద్దలే. చంద్రశేఖర్ కృష్ణకాంత్ వగైరాలు కాంగ్రెస్‌లోంచి బయటకు పోవలసి వచ్చింది. జగ్‌జీవన్ ఏడ్జస్టు అయిపోయారు కొంత కాలం!

దొరికితే చాలు కోసి పారేశారు

ప్రెస్ సెన్సార్ షిప్ విధించిన తర్వాత ఎక్కడ ఏం జరుగుతోందో ఎవరికీ ఏదీ తెలియలేదు. ఎన్నికలు ప్రకటించిన తర్వాత, ప్రెస్ సెన్సార్ షిప్ రిలాక్స్ చేసిన తర్వాత చాలా చాలా విషయాలు బైట పడుతున్నాయి. ఎమర్జన్సీ యిచ్చిన విస్తృతాధికారాల్ని చాలా దారుణంగా ఉపయోగించారు అనేకానేక రాష్ట్రాలలో వివిధ శాఖల అధికార్లు. నరకుడు స్వర్గ సింహాసనాన్ని ఆక్రమించుకున్న తర్వాత రాక్షసమూక ఎన్నెన్ని అఘాయిత్యాలకూ అకృత్యాలకూ పాల్పడిందో అన్నీ చేశారు ఎమర్జన్సీ తర్వాత ప్రభుత్వ రథ సారధులు. కంపల్సరీ ఫామ్లీ ప్లానింగ్ పేరుతో ఎన్నో ఘోరాలు జరిగిపోయాయి. దొరికినవాళ్ళని లారీల్లో పారేసి తీసుకుపోవడం, కోసెయ్యడం నిత్యకృత్యం అయిపోయింది. బీహార్ యు. పి. ఢిల్లీ రాజస్థాన్‌లు యీ దారుణ దురంతాలకు మరీ తల్లడిల్లిపోయాయి. ఆపరేషన్స్ సక్సెస్‌కాక వందలాది మరణించారు. కొన్ని కొన్ని ప్రాంతాల్లో ప్రజలకూ పోలీసులకూ సంఘర్షణలు జరగడం రక్తపాతం కావడం గమనీయాలు. కొన్ని కొన్ని ప్రాంతాల్లో విచ్చల విడిగా పోలీసు కాల్పులు జరిగాయి. ఎంతో మంది నేల కొరిగారు. ఏదీ ఎక్కడా బయటకురాలేదు. దేశం శాంతిగా ప్రశాంతంగా అభ్యుదయ పథంలో పురోగమిస్తోందని మాత్రమే చెబుతున్నారు నిన్నటిదాకా నాయకులు!

కట్టి కుడుపుతున్నాయి

ఫామిలీ ప్లానింగ్ ఆపరేషనుకు ప్రతి టీచరూ ముగ్గుర్ని పట్రావాలి. అలా పట్రాకపోతే ఉద్యోగం వుండదు. ప్రతి ఉద్యోగీ కంపల్సరీగా స్టెరిలైజ్ చేయించుకోవాలి. లేకపోతే జీతం మీద వచ్చే రాయితీలూ ఎలవన్సులూ వుండవు. అందుకోసం ప్రత్యేకమైన చట్టాలు! స్పెషల్ ఆర్డర్లు! కృంగిపోయారు ప్రజలు. గగ్గోలు పెట్టేశాయి కొన్ని రాష్ట్రాలు. ఇప్పుడు ఎన్నికల తరుణంలో 'జరిగిన ఘోరాల'కు క్షమాపణలు చెప్పుకుంటున్నారు పాలకులు! క్షమాపణకూడా గట్టిగా చెప్పడంలేదు. "మిస్టేక్స్" అంటున్నారు! "ఎంపైర్లు" నడిచినకాలంలో కరకు తురకల చుర కత్తులు కూడా యిన్ని ఘోరాలకు తలబడలేదు. "మిస్టేక్స్" అనడంతో గాలికి పోతాయా యివన్నీ? కట్టి కుడుపుతాయి!



ఈ పిల్ల మెళ్ళోకాడు కనిపిస్తోంది. సొంత మొగుడైతే కొత్తది దొరికినంత ఆదుర్దాగా యింత పట్టు పట్టడు. కామం కడు చెడ్డది. అయినవాడు ఆఫీసుకుపోయాక ఎదురింటి కుర్రాడు దురాక్రమణ జరపనూవచ్చు. "పిన్నిగారున్నారా" అంటూ యీమెగారు ఆమెలేనప్పుడు ఆయింట్లోకి జొరబడనూవచ్చు! ఏదైనా సంభవం! అనేకచోట్ల సహజం!

నిజం చెప్పడానికి తెల్ల కాగితాలు లేవా?

నిర్బంధంలో వున్నప్పుడు దెబ్బతింది జయప్రకాష్ ఆరోగ్యం. "ఎవర్నీ అనుమానించలేనుగాని ఏదో జరిగివుంటుంది" అంటున్నారాయనిప్పుడు బాహాటంగా. ఢిల్లీలో అంత మంది కాంగ్రెస్ యం. పి. లకు యిప్పుడక్కడ ఏమంత పని వచ్చిందో మనకు తెలియదుగాని ప్రతి పక్షాలవాళ్ళు ఎవరు ఏ స్టేట్‌మెంటు యిచ్చినా తక్షణం నలుగురో పదిమందో పాతికమందో సంతకాలు పెట్టేసి ఖండన ప్రకటనలు పంపించేస్తున్నారు! ప్రభుత్వాధి నేతలు యీ పెద్ద పెద్ద అందరి దగ్గరా తెల్ల కాగితాల మీద సంతకాలు తీసేసివుంచుకుని ఎప్పుడెలా అవసరమైతే అలా ఉపయోగించేసుకుంటున్నారా, లేక యం. పి. లందరూ యింత ఎన్నికల సంరంభంసాగిపోతుంటే ఢిల్లీని అంటిపెట్టుకునే కూర్చున్నారా అన్న సందేహం చటుక్కున వచ్చేస్తుంది సామాన్యుడికి! "నా కిడ్నీలు నిర్బంధంలో దెబ్బతిని వుండవచ్చు" అని జయప్రకాష్ అనగానే ఖండన మండనలు జరిపేసిన యం. పి. లు నిర్బంధంగా జరిగిపోయిన ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్‌లో ఎంతమంది చచ్చారన్నది చెప్పరేమి! దానికి సంతకాలు పెట్టడానికీ ప్రకటించడానికీ తెల్లకాగితాలు లేవా?!

ఎప్పుడూ పాతరాళ్ళేనా?

గత ఎన్నికల తర్వాత యిప్పటివరకూ ఎవడూ మాట్లాడలేదు సేలం స్టీల్‌ప్లాంటును గురించిగాని వైజాగ్ స్టీల్‌ప్లాంటును గురించిగాని. ఇప్పుడు సేలందీ ప్రారంభమైపోతోంది. వైజాగ్‌ది ముందడుగు వేసేస్తోంది! ఎన్నికలు కదూ! తప్పదుమరి! ముందడుగు వెయ్యవలసిందే! కర్నూలులో న్యూస్ ప్రింట్ ఫాక్టరీ కాకినాడలో మరోఫాక్టరీ ఎన్నో శంఖుస్థాపనలు జరిగిపోయాయి గత ఎన్నికల రోజుల్లో! రాళ్ళే మిగిలాయి. రత్నాలు రాల్లేదు! ఇప్పుడు మళ్ళీ కొన్నిరాళ్ళు పాతేస్తారు! మనం ఓట్లేసేద్దాం. వంచన అన్నది ఒక్కసారి సాధ్యం! రెండుసార్లు సాధ్యం! అస్తమానూ అవేపనికిరావు ట్రిక్కులు! బాణీ మార్చాలి — లేకపోతే బాగుండదు!!

ఏతరమైనా ఒక్కటే

జగ్‌జీవన్‌రామ్ రాజీనామా చేసివుండకపోతే యీ సారి కాంగ్రెస్ టిక్కట్లన్నీ యువతరానికి లభించి వుండేవి. జగ్‌జీవన్ ఛావన్ బ్రహ్మానందరెడ్డి వగైరాలందరూ కొంపలకు చేరుకుని వుండేవారు. జగ్‌జీవన్ రాజీనామా శ్రీమతి గాంధీకి గుండెల మీద కుంపటి అయిపోయింది. మొదటికే మోసం తప్పదనుకుని భయపడి మళ్ళీ వృద్ధనాయకులకందరికీ యిచ్చేసింది టిక్కట్లు. యువతరానికి యిచ్చినా వృద్ధతరానికి యిచ్చినా తనచుట్టూ భజనచేసే వాళ్ళనే ఎన్నుకుంటుందిగాని దేశానికి పని కొచ్చేవాళ్ళని ఎన్నుకుంటుందన్న గ్యారంటీ ఏముంది గనుక!

దొరికేంతవరకూ దొంగ కాదెవడూ!

ఎం. జి. ఆర్. డి. ఎం. కె. నుంచి విడిపోయారు. యీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిశారు. శివాజీ గణేశన్ ఎలాగూ కాంగ్రెస్ మనిషే. కాగా యిద్దరూ ఒకటయ్యారిప్పుడు వేదికలమీద. ఇద్దరి ఆశయమూ డి. ఎం. కె. పతనమే. డి. ఎం. కె. జనతాతో చేతులు కలిపింది. జనతా డి. ఎం. కె. లు స్వీప్ చేసేలా కనిపిస్తోంది వాతావరణం చూస్తుంటే. కరుణానిధిమీద సర్కారియా కమీషన్‌లో బుజువైన నేరాల్ని ప్రజలు అంతగా పట్టించుకోవడం లేదు! "ఎవడు నీతిపరుడు గనుక?" అంటున్నారు. "దొరికేంతవరకూ అందరూ పెద్ద మనుషులే" అంటున్నారని తెలిస్తే శ్రీమతి గాంధీ అసలు కమీషన్నే వేసుండేది కాదేమో!

ఉరిశిక్షలు: బులెట్స్!!

"ఇదే మరో ప్రభుత్వమైతే జయప్రకాష్‌ను ఉరితీసి పారేసి వుండేది" అన్నారు యం. జి. రామచంద్రన్ ఒక ఎన్నికల మీటింగులో! "మరో దేశంలో అయితే యీ ప్రతిపక్షాల్ని బుల్లెట్స్‌తో

సైడ్ లైట్స్


నేలకూల్చిపారేసి వుండేది" అన్నారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి! "ఎమర్జన్సీలో సంజీవరెడ్డిని జైల్లోకి తోసి పారెయ్యకపోవడం తప్పైపోయింది" అని బాధపడుతున్నారు ఆంధ్ర ముఖ్య మంత్రి! "జనతా పార్టీ గెలిస్తే మిల్టరీరూల్ తప్పదు" అన్నారు బెంగాల్ ముఖ్యమంత్రి! ఇది కాంగ్రెస్ ప్రభుత్వాధినేతలకు "డెస్పరేట్" టైమ్! ఎవరేమి మాట్లాడుతున్నారో వాళ్ళకే తెలియడంలేదు! "తప్ప తాగినవాడు మెరుగు" అన్నాడు ఓ పెద్దమనిషి చదివి చదివి విని విని! మాటల తీరు చూస్తుంటే ఎన్నికలు సవ్యంగా పూర్తయి రిజల్ట్సు బయటపడే దాకా వక్రమంగా నడుస్తుందా కథ అన్న అనుమానం రగులుతూనే వుంది సర్వత్రా. దొరికితే ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం జయప్రకాష్‌ను ఉరితీసి వుండేదే. ఈనాడు తమకాబాధ్యత వుందని గుర్తించిన యం. జి. ఆర్. భరతమాత గర్భశుక్తి ముక్తాఫలం! దేశ భక్తులూ విప్లవ వీరులూ పుట్టకూడదీ దేశంలో! పుడితే ఉరి తీసెయ్యడం ప్రజాసామ్య ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం! యం. జి. ఆర్.ని కన్న తల్లిదండ్రులు ధన్యులు!!

క్లర్కులు తప్పులుచెయ్యకూడదు

మద్రాసు అమింజికరైకు చెందిన ఇండియన్ ఓవర్సీస్‌బేంక్‌లో పనిచేస్తున్న మురళీధరన్ అనే క్లర్కు బేంకుకు చెందిన 17800 రొక్కం కాజేసినందుకు ఫస్టు ఎడిషనల్ స్పెషల్ జడ్జి 1500 రూపాయలు జుర్మానా విధించారు. అదిగాక కోర్టు లేచేంతవరకూ శిక్ష విధించారు. బాగుంది. కాని ఒక్కటే సందేహం! ప్రతిపక్ష నాయకులు పలుసార్లు ప్రశ్నిస్తున్నా ప్రభుత్వ రథసారధులు విప్పి చెప్పడం లేదు. నోరు మెదపడంలేదు. ఏంజరిగింది నగర్వాలాకు? ఏమైంది స్టేట్ బేంక్ అరవై లక్షలు? విచారణకు తలపడ్డవాళ్ళు ఏమైపోయారు? పెద్ద పెద్ద వాళ్ళు ఏంచేసినా చెల్లుతుంది. క్లర్కులు తప్పులు చెయ్యకూడదు!!

మళ్ళీ మనకు రాజాల రాజ్యం తప్పదా?

రాజులన్నా రాజ్యాధినేతలన్నా మహామంట మొన్నమొన్నటిదాకా శ్రీమతి గాంధీకి. ప్రతి పక్షాలు నీతి కాదని మొత్తుకుంటున్నా గతంలో యిచ్చిన వాగ్దానాల్ని కూడా విస్మరించి వాళ్ళ లాంఛనాల్ని ప్రీవీ పర్సులతోసహా రద్దుచేసి పారేసింది. ఇప్పుడు వాళ్ళందరికీ ఎన్నికల్లో కాంగ్రెస్‌టిక్కట్లు యిచ్చింది. అదేమిటంటే రాజ్యాలూ పర్సులూ పోయాక వాళ్ళూ సామాన్యులతో సమానమేకదా అని సమర్థిస్తోంది. రాజ్యాలు



వెనకనుంచి చూసి 'ఎంత బాగుంది' అనుకుంటాం అప్పుడప్పుడు. విశాలమైన శిలాఫలకం లాటి వీపూ సన్నటి నడుమూ ఆ క్రింద జవజవలు కులికే సుతిమెత్తని ఎత్తులూ ఎన్నో వుంటాయి "ఎంతబాగుందిరా" అనుకుందుకు కారణాలు. ముందుకు నడిచివెళ్ళి వెనక్కు తిరిగి ముఖంలోకి చూస్తేనే వస్తుంది ముప్పు కొందరి విషయంలో! మాధవికి వెనకలేకావు ముఖమూ ముక్కూ కూడా కడుచక్కగా దిద్దాడు దేవుడు! సాగర్ చిత్ర వారి "స్నేహం"లో ఒక భంగిమ యిది!

పోవచ్చుగాని రాజసం పోతుందా? మాన్యాలు పోవచ్చుగాని మనస్తత్వాల్లో మార్పు వస్తుందా? వీటికి సమాధానం మనం అడక్కూడదు! ప్రతి పక్షాలవాళ్లు "రాజా"ల్ని నిలబెట్టినా సమర్ధించినా తప్పు. ప్రభుత్వ పక్షాలు "రాజా"ల్ని నిలబెట్టినా సమర్ధించినా ఒప్పు! అంతేగదా మరి!!

గ్రేవ్ యార్డు!

1958 లో ప్రఖ్యాత జ్యోతిశ్శాస్త్రవేత్త నిర్వచించినట్టుగానే జరిగింది. 1969లో భారత జాతీయ కాంగ్రెస్ ఛిన్నాభిన్నమైపోయింది. యిప్పుడు తుదిరోజులు వచ్చాయి దానికి. జగ్‌జీవన్‌రాజీనామా తర్వాత ఎందరెందరో వచ్చేస్తున్నారు కాంగ్రెస్ నుంచి బయటకు. అసలు కాంగ్రెస్ వాళ్ళంతా బయటకు వచ్చేశాక చివరికి అక్కడ "ఇందిర కాంగ్రెస్" మాత్రమే మిగులుతుంది. నా దగ్గరకు చేరుతున్నదే అసలు కాంగ్రెస్ అంటున్నారిప్పుడు జగ్‌జీవన్. ఇందిరకు పేరుకు మాత్రం "ఒక కాంగ్రెస్" మిగలవచ్చు! చుట్టూ ఎవరుంటారు ఆ తర్వాత అన్నది ఆలోచించుకుంటే ఆమెకే భయంవేస్తుందింక. విజయలక్ష్మీపండిట్ ధీరగంభీర భీషణధ్వనులూ మహాత్మాగాంధీ మనుమరాలు కులకర్ణి వినిపిస్తున్న "కాంగ్రెస్ ట్రాజడీ" సంగీతమూ కలత పెట్టేస్తున్నాయి గాంధీని. "మాయామేయ జగంబు నిత్యమని సంభావించి...." అన్న పద్యం పాడుకోక తప్పదేమో చివరికామె!! ప్రజాస్వామ్యం బ్రతకాలంటే యీ ఎన్నికలే ఆఖరు ఛాన్సు అంటున్నారు పెద్ద పెద్దలందరూ. ఎందుకు బ్రతకాలన్నదే ప్రజల ప్రశ్న అయితే ఆ తర్వాత యీ దేశంలో మిగిలేది "గ్రేవ్ యార్డే"!

మహిళలపట్ల ప్రధాని మక్కువ

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్షాలు మరింత మరింత బలాన్ని పుంజకుంటున్నాయి. ప్రతిపక్షాల వాళ్ళ మీటింగులకు యిన్నేసి లక్షలమంది ప్రజలు హాజరు కావడం స్వాతంత్ర్యం లభించిన తర్వాత తొలిసారిగా చూస్తున్నాంఇప్పుడు. 1971 లో కనిపించిన 'ఇందిరావేవ్' యిప్పుడు "ఎగెనెస్ట్‌వేవ్"గా మారింది. ప్రతిపక్షాల్ని వాటి నాయకుల్ని ఎంతగా దుమ్మెత్తిపొయ్యాలో అంతగానూపోసింది శ్రీమతి గాంధీ. వాళ్ళందర్నీ అరాజకవాదులంది. "హాచ్‌పోచ్" అంది. సుస్థిరతను నాశనం చేసి పారేస్తున్నారంది! ఏమేమో అంది. ఎన్నెన్నో అంది. అయినా ప్రతి పక్షాలకు ప్రజల్లో వున్న బలాన్ని గుర్తించకపోలేదు. తను పెట్టిన ఎమర్జన్సీ యిప్పుడు తనను ఎంతగా దెబ్బ తీసిందో కూడా గ్రహించింది. ఉపాయాంతరం లేదు. కనుక ఆడవాళ్ళను పట్టుకుంది. సెంటిమెంట్సు చెబుతోంది. "సిస్టర్ని" అంటోంది. "డాటర్ని" అంటోంది. చివరికి "మీ సేవికను" అని కూడా అంటోంది చీర చెంగు చాపి! కొంపకూలినా దేశం నాశనమైనా సహజంగా ఆడది కారణం అన్న ఆర్యోక్తి మనకు తెలిసిందే! ఈ దేశంలో నూటికి యాభై మంది ఆడవాళ్లు. నూటికి నలభై మందికి మొగుళ్ళు సంపాదిస్తుంటే సుఖంగా బ్రతకడం తప్పితే బాధ్యతలుతెలియవు. దేశం గురించి తెలియదు. మరీ నూటికి పాతిక మందికి ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలియదు. ఇప్పుడు ఎమర్జన్సీలో దేశంలో జరిగిందేమిటో అది కూడా తెలియదు. తెలుసుకోవలసిన అవసరంలేదు వాళ్ళకి. కాగా "మహిళలపట్ల ప్రధానికి మక్కువ" ఎక్కువ కావడంలో ఆశ్చర్యంలేదు. ప్రతిపక్షాలు ఎంత గింజుకు చచ్చినా వాళ్ళ మాటలు అర్థమయేది ఇంటలెక్చువల్స్‌కే. ఆడవాళ్ళందరికీ కాదు. ఇందిర ఆడవాళ్ళ మీద సెంటిమెంటు ఎర వేసింది. వాళ్లు ఓట్లు వేస్తారు. "సాటి ఆడది" అనేది సహజంగావుంటుంది మరి!

మీసా అంటే?

మీసా అనే పదానికి కొత్త నిర్వచనం యిచ్చారు శ్రీసంజీవరెడ్డి. "మైన్‌టెనెన్స్ ఆఫ్ ఇందిరా అండ్ సంజయ్‌ల సెక్యూరిటీ యాక్ట్"ట అది! ఈ ఎన్నికల తర్వాత ప్రతిపక్షాలు రాజకీయ పరిభాషకు చెందిన నిఘంటువు నొకదాన్ని ప్రచురించి జాతికి మేలుచేస్తారని ఆశిద్దాం!

కాన్‌స్టిట్యూషన్ అంటే?

"కాన్‌స్టిట్యూషన్ అన్నది లీగల్‌డాక్యుమెంట్‌కాదు. అది కేవలం రాజకీయాలకు చెందినది మాత్రమే. కనుక కాన్‌స్టిట్యూషన్ కోర్టులకు చెందినది కాదు. రాజకీయవేత్తలకు చెందింది మాత్రమే" అన్నారు న్యాయశాఖ మంత్రి శ్రీగోఖలే! "మీసా"కు శ్రీ సంజీవరెడ్డిగారు ఒక నిర్వచనం యిస్తే కాన్‌స్టిట్యూషన్‌కు గోఖలే మరో నిర్వచనం యిచ్చారు! శ్రీ సంజీవరెడ్డి జోక్ కంటె యీ జోకే బాగుంది చాలామందికి! నవ్వలేక చచ్చారు!

ఏ బిరుదు గొప్పది?

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు అక్కినేని నాగేశ్వరరావుకు "కళా ప్రపూర్ణ" బిరుదునిచ్చి సత్కరించారు. కోదాడ ప్రజలూ హైద్రాబాద్ జనమూ ఏనాడో "నటప్రపూర్ణ" బిరుదునిచ్చి సత్కరించారు కాంతారావుకు! "కళాప్రపూర్ణ" గొప్పదా? "నటప్రపూర్ణ" గొప్పదా అని ప్రశ్నించాడు ఒక అమాయకుడు. ప్రజలిచ్చిన బిరుదేగొప్పది మనది ప్రజాస్వామ్యం గనుక అన్నాడు ఓ గడుగ్గాయి. మేరేజ్ అన్నది రిజిస్ట్రార్ ఆఫీసులో చేసుకున్నా రెండోసారి పందిట్లో పెళ్ళన్నది దాన్ని ఖరారు చేస్తుంది. కాగా అక్కినేని యూనివర్సిటీ వారిచ్చిన బిరుదును ప్రజలమధ్య మరోసారి ఖరారు చేసుకుంటే మంచిది ఎందుకైనా! లేకపోతే కాంతారావుదే పైచెయ్యి కావచ్చు ఏనాటికైనా!!

అటూ యిటూ కానివాళ్ళు

హరిజనుల మీదా గిరిజనులమీదా ఆది యాంధ్రులమీదావున్న ప్రేమ "మిడిల్ క్లాస్" మీద వుండడంలేదు ప్రభుత్వ పక్షానికిగాని ప్రతిపక్షాలకుగాని. నిమ్న జాతుల్ని ముందుకు తేవలసిందే. వాళ్ళ

(తరువాయి 15 వ పేజీలో)

మద్రాస్ బై నైట్

(3 వ పేజీ తరువాయి)

బయటకు వచ్చేసరికి. ఆశయాలూ ఆవేశాలూ ఆదర్శాలూ ఎన్నో వినేశాం. వింటున్నాం! చిట్టచివరికి అటూ యిటూ కూడా చెందక ఎందునా పొందక అజ్ఞాతంలోకి పోయిన క్లియోపాత్రలు కూడా ఎందరో వున్నారు!

ఉదయం సాయంత్రం రుద్రాక్షమాలలు తిప్పుకుంటూ పూజల్లో మునిగిపోయే వృద్ధ ఛాందసపుభర్తలూ, అతగాడి ఆస్తిపాస్తుల్ని చూసి పెళ్ళాడి కాపురానికొచ్చి బోరుకొట్టి కారెక్కి కేసినోకు సినిమాకుపోయే పెళ్ళాలూ, భర్త తొమ్మిదిగంటలకే భోంచేసి పడుకుంటే రెండోఆట సినిమా చూసొచ్చిన భార్యగారి గదిలోంచి క్రిందకుజారే కుళాయినీళ్ళ సెలయేటి చప్పుళ్లూ, ఎన్నెన్నో జరిగిపోతూ వుంటాయి రసవత్తరసంఘటనలు—సినిమాకివెళ్ళిన మరో కుర్రాడికి అదృష్టం నెత్తిమీదకెక్కి కూర్చోవాలే తప్ప!

మద్రాసులో మోసాలకు తక్కువేమీ లేదు. స్టార్ థియేటరు దగ్గర నించున్నా జనరల్ హాస్పిటల్‌కు చెందిన నర్సుల క్వార్టర్స్ దగ్గర నించున్నా సెంట్రల్‌కు పక్కగా వున్న సందులో కొత్తగా నడయాడినా ఎవడో ఒకడు సరసకు చేరుతూ వుంటాడు "అది కావాలా యిది కావాలా" అంటూ. ఒంట్లో రక్తం ప్రవహించేవాడు టెంప్టు కాకుండా వుండలేడు. నర్సుఖరీదు నలభై అనీ తారఖరీదు తొంభై అనీ చిటికెలో నమ్మించేస్తాడు. నర్సులబంగళా గేట్లోకి తీసుకెళ్ళి మరింత నమ్మించేస్తాడు. అడ్వాన్స్‌గా పాతికో యాభై యో పట్టుకు పోతాడు రెండు నిమిషాల్లో పట్టుకొస్తానని. తిన్నగా లోపలకే పోతాడు. "అమాయకుడు" డబ్బిచ్చినవాడు గేట్లోనే నిలబడతాడు "సరుకు" కోసం తెగ నిరీక్షిస్తూ. ఇతడు నిలబడడమే మిగులుతుంది గాని తెల్లవారినా అతగాడు మాత్రం మరి తిరిగి రావడం జరగదు!

తెలుగు వాళ్ళకంటే తమిళులు పొదుపర్లు. నెలకు నాలుగొందలు సంపాదించే జీతగాడుకూడా అయిదారేళ్ళలో సొంత కొంప కట్టించుకోగలడు. ఇంత రసమూ అప్పడమూ వుంటే చాలు కొంతమందికి హాయిగా తిని కడుపునిండా త్రేణుస్తారు. మద్రాసులో టాక్సీలకు విపరీతంగా డబ్బిచ్చి పోషించేవాడు తెలుగువాడే. ఎంత డబ్బున్నా కారు లేకపోతే బస్సులోనే పోతాడు సాధారణంగా తమిళుడు. హిపోక్రసీ వుదిగాని ఫాల్స్ ప్రెస్టేజికి పోడు!

పెద్ద హోటల్స్‌లో మరీ నగ్నంగా సాగే కేబెరా డాన్సుల్ని అదుపులో పెట్టింది యిప్పుడు ప్రభుత్వం. కాగా ఆ వినోదం కూడా అంతగా అందుబాటులో లేనందువల్ల బుద్ధిమంతుడిలా తొమ్మిదిన్నరకే కొంపకి చేరుతున్నాడిప్పుడు మద్రాసు మగాడు! (సశేషం)



ఒంట్లో వేడివేడి సెగలు రగిలే మగాడికి అవసరానికి అర్జంటుగా యెవరూ దొరకనప్పుడు దొరికినదాన్ని ఒదిలిపెట్టలేడు. పూలపిల్లయినాసరే పనిపిల్లయినా సరే! ఎన్నివిధాల ప్రయత్నించినా ఎంతకూ లొంగనిదికూడా "అవసరం గడిపికాపాడ"మని కాళ్ళు పట్టుకున్నప్పుడు పోనోయేది కూడా కాస్త నిలబడుతుంది. చూద్దాం జయసుధ మోహన్ బాబును చూసి జాలిపడుతుందో ఒకతన్ను తన్ని చక్కాపోతుందో 'గడుసు బుల్లోడు'లో!

పరకాయ ప్రవేశం

(4 వ పేజీ తరువాయి)

మీబోటి గాళ్ళకు?

మాకు తిండి వుంది. కారుంది. బంగళా వుంది డబ్బుంది. పేరుంది. ప్రఖ్యాతి వుంది. మా మాటకు విలువ వుంది. మాకు ఓటేసే వాళ్ళు వున్నారు! ఏం లేదట మాకు?

నమస్కారం! మరి సెలవా?

ఏం కోపం వచ్చిందా? పిచ్చి శర్మ గారూ! మీరు చెప్పినవన్నీ నిజం! మనసారా ఒప్పుకుంటున్నాను. అభినందిస్తున్నాను మిమ్మల్ని! కాని నేను చెప్పినదీ నిజమే! ఎవరి క్షేమం వాళ్ళు కోరుకోవాలీ రోజుల్లో. మీరు నాలుగువేలు సంపాదించుకుని నాలుగొందలు సాయం చెయ్యండి జనతాపార్టీకి, మీ జేబులో పైసా లేనప్పుడు మీరేం చెయ్యగలరు ఎవరికి మాత్రం! "మంచి" అన్న దానికి సాయపడ్డానికి కూడా ఓ సమర్థత కావాలి!

థాంక్స్! ఇప్పుడు బైటపడ్డారు! ధన్యోస్మి!! మీ దగ్గర నాకు దాపరికం లేదు,వాదం కట్టిపెట్టి హాయిగా నాతో భోంచేద్దురు గాని....రండి!! లేవండి!!

సైడ్ లైట్స్

(14 వ పేజీ తరువాయి)

అభ్యుదయానికి పాటుపడవలసిందే. కాని ఎంతసేపూ ఎక్కడవిన్నా ఎక్కడ చదివినా ఏమేలు జరిగినా వారికేనా! యీ దేశంలో రెక్కాడితేగాని డొక్కాడని తదితర సామాన్య ప్రజలు ఎన్ని కోట్లమంది లేరు? వీళ్ళ గురించి మాట్లాడే నాధుడు లేడు. పైకులాల్లో పుట్టడమో కాస్తోకూస్తో కష్టపడి చదువుకుని వుండడమో వీళ్ల చేసుకున్న అపరాధాలు! "ఓట్ కేచింగ్" ధోరణులూ ఉపన్యాసాలూ తప్పితే నిజంగా దేశం గురించీ దేశంలోవున్న కోట్లాది కష్ట జీవుల్ని గురించీ ఆలోచిస్తున్న దెంతమంది? మధ్య తరగతుల వాళ్లు ముందుకొచ్చి అలజడులు లేపితేనేగాని మేలు కోరా యీరాజకీయవేత్తలూ దేశభక్తులూ?

ఎడిటోరియల్

(2 వ పేజీ తరువాయి)

అక్కడ పోగైనవాళ్లు చిన్న అల్లరి చేశారు. అలాటి చిన్న చిన్న అలజడులూ అల్లర్లూ సర్వసహజం ఔట్ డోర్ షూటింగుల్లో అన్నారు. కాగా యీ ప్రముఖుల స్టేట్స్‌మెంట్సును కాదనలేదు కాగడా. ఏదయినా అలాంటి సందర్భం నిజంగా జరిగివుంటే అది విజయవాడలో కొందరికైనా తెలుసుండకపోదు. తెలిసినవాళ్ళు వివరాలు వ్రాస్తే తప్పక ప్రచురించగలం!

మంజుల మనకున్న తారలలో ఫైన్ గరల్. ఎప్పుడూ కలకలా నవ్వే వింద్తైన అహంభావ రహితమైన ముఖం ఆమెది. ఎవర్నో నొప్పించడం తానొవ్వడంవంటి మనస్తత్వం కాదామెది. అంత మంచి పిల్ల ఎవర్నో నొప్పించిందంటేనూ తాను అవమానానికి గురైందంటేనూ సాధారణంగా నమ్మలేరు ఆమె నెరిగిన వాళ్ళెవరూ.

రంభ....తప్పేమిటి?

రంభ ఊర్వశి మేనక చిత్రానికి రావలసిన సబ్సిడీని తృణీకరిస్తూ సబ్సిడీల విర్ణాయక సంఘం ఒక సిఫార్సు చేసిందని వార్త!

ఎందువల్ల రంభ ఊర్వశి మేనక సబ్సిడీకి అనర్హమైందో ఆ వివరణమాత్రం రాలేదింకా! విపరీతమైన సెక్సు వుందనా? దారుణ మారణహోమంగాని రక్తపాతం గాని చూపించేశారనా? సమాజాన్ని తల్లక్రిందులు చేసిపారేసే అవినీతిసారాంశంగల అత్యధమా చిత్రమనా?

తన అన్న చావుకూ ఒదిన చావుకూ కారకుడైన హంతకుణ్ణి వెతికి పట్టుకుందుకు ప్రయత్నిస్తుంది ఓ పిల్ల ఒక పోలీసు ఆఫీసరు సాయంతో. చివరికి పట్టుకుంటుంది. పోలీసులకు అప్పగిస్తుంది. ఏముంది యిందులో సమాజం చెడిపోయే సందర్భం? ఒక యువకుడు కేవలం కామదాహంతో ఓ కన్నెపిల్లను పాడుచేసి చివరికి అన్యాయం చేస్తాడు. ఆ తర్వాత మరో పెళ్ళయిన పిల్లను అనుభవించి ఆ కుటుంబాన్ని హతమారుస్తాడు. అతగాడి దుర్మార్గాల్ని అరికడుతుంది చివరికి తను కూడా మోసపోతున్నట్లు నటిస్తూ మొదటి పిల్ల! ఇందులో మాత్రం ఏముందట హింసగాని అవినీతిగాని?

తన చిత్రం మూడోతరగతి చిత్రమని నిర్మాత శ్రీ బా: నీడుకూడా చెప్పుకున్నారు. అది వేరు సంగతి. ఆ చిత్రాన్ని ప్రజలు కూడా అంతగా ఆదరించలేదు. అది వాళ్ళ సంగతి. పోతే యీ చిత్రంలో ఏ చెడు తక్కిన చిత్రాల్లోకంటె ఎక్కువగావుందని సబ్సిడీ నిరాకరించమని సలహా యిచ్చినట్టు ఆ సంఘం వారు!!

"పల్లెసీమ"లో జయసుధ హీరోమీద పడి అటూయిటూ వూగుతూ "ఉపరతి"భంగిమలు ఎన్నో యిచ్చింది. ఇలాటి కథకు అనవసరమైన "అవినీతి" కర దృశ్యాలు ఎన్నెన్నో చిత్రాల్లో వచ్చేస్తున్నాయి. వాటికన్నిటికీ సబ్సిడీలు యిస్తున్నప్పుడు, కథకు అవసరమైనంతవరకే "సెక్సు" తొడుక్కున్న రంభ ఊర్వశిలు చేసుకున్న పాపం ఏమిటి గనుక!!

ఏ చిత్రానికైనా ప్రభుత్వంగాని అది ఏర్పాటు చేసిన సంఘంగాని సబ్సిడీని విరాకరిస్తే ఏ గ్రౌండ్స్ మీద నిరాకరించిందన్నది కూడా స్పష్టం చెయ్యాలి వారు. అటువంటి సందర్భాల్లో పత్రికల్లో నిష్పాక్షికమైన "డిబేట్"కు కూడా అవకాశాలు కల్పించాలి ప్రభుత్వం! తర్వాతనే నిర్ణయాల్ని ప్రకటించాలి! అంతేతప్ప "మేమేం చేస్తే అదే న్యాయం" అనుకోవడం అంత ఉచితం కాదు!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma, Phone : 442036. Publisher : DOCTOR Phone: 441316

KAGADA 15-3-77 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

రాజకీయాల రణరంగం
మంజులకు మానభంగం
కర్ణకు ఘన విజయం
చక్రధారి పరాజయం



ఎమర్జన్సీలో జరిగిన అటూసిటీస్